teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 93 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 26 జూలై 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైన కేసీఆర్



హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరయ్యారు. 2024, జూలై 25వ తేదీన సభలో అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెడుతుండటంతో సభకు హాజరయ్యారు కేసీఆర్. ఎన్నికల్లో పార్టీ ఓడిన తర్వాత అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి సైతం రాలేదు. ఆ తర్వాత స్పీకర్ ఛాంబర్ లో ప్రత్యేకంగా ప్రమాణం చేశారు కేసీఆర్. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు


మిగతా 2 లో

# నేడు పంచాయతీ ఎన్నికలపై సీఎం రివ్యూ



### రిజర్వేషన్ల పెంపుకు అధికారులతో చర్చించనున్న సీఎం
### కులగణనపై జీవో ఇచ్చి రూ. 150 కోట్లు కేటాయింపు
### గణనకు గైడ్ లైన్స్ ఖరారు అయినప్పటికీ టైమ్ పడుతుంది..?

పంచాయతీ ఎన్నికలపై శుక్రవారం సీఎం రేవంత్ రివ్యూ చేపట్టనున్నారు. ఈ ఎన్నికలు జరపాలంటే లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలి. కుల గణన చేసిన తరువాతే రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నందున వీటిపై అధికారులతో సీఎం చర్చించనున్నారు. ఈ నెల 15న బీసీ రిజర్వేషన్ల పెంపు, కులగణనపై బీసీ కమిషన్ చైర్మన్, లా సెక్రటరీ, పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి ఆ శాఖకు సుధీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జానారెడ్డితో సీఎం చర్చించారు.




.. వివరాలు 2లో



## బీఆర్ఎస్ బృందంతో కేటీఆర్ లోయర్ మానేరు డ్యాం సందర్శణ

### మేడిగడ్డ లీవిగా నిలబడింది : కేటీఆర్

బీఆర్ఎస్ నాయకుల బృందంతో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్‌లో లోయర్ మానేరు డ్యాంని సందర్శించారు. వరదను తట్టుకొని మేడిగడ్డ లీవిగా నిలబడింది అని కేటీఆర్ మురిసిపోయారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్ అన్నారు.

జయశంకర్ భూపాలపల్లి, జులై 25 (తీన్మార్ న్యూస్): ఈ ప్రాజెక్ట్ కారణంగానే దేశానికే తెలంగాణ ధాన్య భండాగారంగా మారిందన్నారు. పంజాబ్, హర్యానాను తలదన్ని నీటి సమృద్ధిని సాధించటంతో వ్యవసాయ విస్తరణ జరిగిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టులో పగుళ్లు, బ్యారేజ్ కృంగిపోతుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న



## శ్రీశైలం జలాశయానికి భారీగా పెరిగిన వరద నీరు

### పూర్తి స్థాయిలో 885 అడుగులకు చేరిన నీటిమట్టం

తెలంగాణ బ్యూరో, జులై 25 (తీన్మార్ న్యూస్): గతవారం రోజులుగా కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం ఎగువన ఉన్న ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతుంది. దీంతో జూరాల డ్యామ్ కు భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండటంతో వచ్చిన నీరును వచ్చినట్లు దిగువకు వదులుతున్నారు. అలాగే

మిగతా 2 లో


## రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలపై కొత్తధనం ఏది..?

### బడ్జెట్ పై విమర్శలు గుప్పించిన మాజీమంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో, జులై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళ అసెంబ్లీకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. బడ్జెట్ ప్రతిపాదనలను ఆయన విమర్శించారు. కొత్తదనం లేదన్నారు. అదే తరహాలో మాజీ మంత్రి హరీష్ స్పందించారు. భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ప్రస్తావన లేదన్నారు. బడ్జెట్ ఆసాంతం ఆత్మస్థుతి, పరనింద తప్ప మరేమీ లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ పైన హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల

మిగతా 2 లో



## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కొండా

### స్మితా సభర్వాల్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయ్

హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నవారు హుందాగా వ్యవహరించాలని, ప్రభుత్వ వ్యవస్థలో భాగమైన వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా వుండాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. సర్వీసుల్లో వికలాంగుల కోటాపై తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారిణి

మిగతా 2 లో


## భట్టి విక్రమార్క చదివింది బడ్జెట్టా.. లేక అప్పుల పత్రమా..

### గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో కాంగ్రెస్ హామీలు అంతే నిజం
### రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం మంత్రి బండి ఆగ్రహం వ్యక్తం

హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతు కాంగ్రెస్ ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా.. గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో కాంగ్రెస్ హామీల అమలు అంతే నిజమనడానికి ఈ బడ్జెట్ నిదర్శనం. భట్టి విక్రమార్క చదివింది బడ్జెట్టా.. లేక అప్పుల పత్రమా.. అప్పులున్నందున



మిగతా 2 లో




## డిగ్రీలో ప్రవేశాల కోసం దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ షెడ్యూల్

### వచ్చేనెల 2 వరకు దరఖాస్తుకు అవకాశం

హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): డిగ్రీలో ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ షెడ్యూల్‌ను కాలేజీ విద్యా కమిషనర్ దేవసేన బుధవారం రిలీజ్ చేశారు. ఈ స్పెషల్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం నుంచి

మిగతా 2 లో



## మహిళలకు మరో పథకం వర్తింపజేయనున్న ప్రభుత్వం

### ఇందిరా మహిళా శక్తి పథకం రూపకల్పన చేసినట్లు వెల్లడి
### ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు సమాచారం

హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద ఫ్రీ బస్సు జర్నీ స్కీమ్ ఇంప్లిమెంట్ చేసి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. కాగా, గురువారం అసెంబ్లీలో

మిగతా 2 లో

## మైనింగ్‌పై పన్ను హక్కు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదే

### కేంద్ర ప్రభుత్వానికి ఇస్తున్న రాయల్టీ పన్ను కాదు
### స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు



న్యూ ఢిల్లీ, జులై 25 (తీన్మార్ న్యూస్): మైనింగ్‌పై పన్ను వసూల్ చేసే హక్కు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉంటుందని గురువారం సుప్రీంకోర్టు తెలిపింది. 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసులో కీలక తీర్పును

మిగతా 2 లో



## ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు


### కోతల, ఎగవేతల బడ్జెట్ అని ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తిన కేటీఆర్

తెలంగాణ బ్యూరో, జులై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు ఎక్కుపెట్టారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గ్యారెంటీలను గంగలో కలిపేసిన కోతల, ఎగవేతల బడ్జెట్ అని ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని అంక్షల పద్దని ఆయన దుయ్యబట్టారు. వాగ్దానాలను గాలికొదిలిన వంచనల బడ్జెట్, డిక్లరేషన్లను బుట్టదాఖలు చేసిన దోకేబాజ్ బడ్జెట్ అని విమర్శించారు. విధానం లేదు, విషయం లేదు, విజన్ లేదు. పేర్ల మార్పులతో ఏమార్చిన

మిగతా 2 లో

## వెలుగులోకి నీట్ పేపర్ లీక్ కేసులో సీబీఐ కీలక సమాచారం


### రూ.35 నుంచి 60 లక్షలకు ప్రశ్నాపత్రాల కొనుగోలు
### ఆర్థిక నేరాల విభాగానికి పంపబడిన అనుమానిత విద్యార్థుల పేర్లు




.. వివరాలు 2లో

# నేడు పంచాయతీ ఎన్నికలపై సీఎం రివ్యూ



హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): కులగణనపై ప్రభుత్వం జీవో ఇచ్చి రూ. 150 కోట్లు కేటాయించింది. గణనకు గైడ్ లైన్స్ ఖరారు అయినప్పటికీ సుమారు ఐదున్నర నెలలు టైమ్ పడుతుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో త్వరలో మరోసారి సమావేశం అవుదామని సీఎం అధికారులకు తెలిపారు. కులగణన లేకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని గత రివ్యూలో అధికారులను ఆదేశించారు. అలాగే, నేడు జరగనున్న రివ్యూలో ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. శుక్రవారం రివ్యూలో ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటే వచ్చే నెల 1న జరగనున్న కేబినెట్ మీటింగులో ఆ అంశానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. ఈ నెలతో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల టర్మ్ ముగిసి 6 నెలలు ముగుస్తుంది. ఈ నెలతో జడ్పీటీసీ, ఎంపీటీసీల టర్మ్ సైతం ముగిసింది. లోకల్ బాడీల్లో మూడు వ్యవస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్, అక్టోబర్ లో గ్రామ పంచాయతీలతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## శ్రీశైలం జలాశయానికి భారీగా పెరిగిన వరద నీరు

మొదటి పేజీ తరువాయి

తుంగభద్రకు కూడా భారీగా వరద వస్తుండటంతో 28 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతుంది. మొత్తం ఎగువ ప్రాంతాల నుంచి 2,18,406 క్యూసెక్కుల వరద ప్రవాహం డ్యాంలోకి చేరుతుంది. అయితే శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 855 అడుగులకు చేరుకుంది. అలాగే ఈ డ్యామ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 90 టీఎంసీలు నిల్వ ఉంది. అయితే ఎగువ నుంచి వస్తున్న వరద ఇలానే కొనసాగితే రెండు వారాల్లో శ్రీశైలం డ్యాం పూర్తి స్థాయిలో నిండితే గేట్లను ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. అలాగే ప్రస్తుతం శ్రీశైలం డ్యాం ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తుండగా దీని ద్వారా నాగార్జున సాగర్ కు 31,784 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.

## డిగ్రీలో ప్రవేశాల కోసం దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ షెడ్యూల్

మొదటి పేజీ తరువాయి

ప్రారంభమైంది. కాగా వచ్చేనెల 2వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. రూ.400 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. దివ్యాంగులకు ఆగస్టు 2వ తేదీన సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు. ఆగస్టు 6న సీట్లను కేటాయించనున్నారు. వచ్చేనెల 7 నుంచి 9వ తేదీ వరకు సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం, యూత్ అడ్వాన్స్ మెంట్ టూరిజం అండ్ కల్చర్ సంయుక్తంగా నాలుగేళ్ల బీబీఏ కోర్సులో ప్రవేశాలను దోస్త్ నుంచి భర్తీ చేయనున్నారు. బీబీఏలో భాగంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్ మెంట్ (ఎన్ఐటీహెచ్ఎం) కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ విద్యార్థులకు భవిష్యత్ లో మంచి ప్లేస్ మెంట్లు ఉంటాయని దేవసేన పేర్కొన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో హాల్స్‌కు పేరు మార్చిన కేంద్రం

### దర్బార్ హాల్ ను గణతంత్ర.. అశోక్ హాల్ ను అశోక్ మండప్ లుగా మార్పు



న్యూ ఢిల్లీ, జులై 25 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఉన్న కొన్ని హాల్స్‌కు గురువారం కేంద్ర ప్రభుత్వం పేరు మార్చింది. దర్బార్ హాల్ పేరును గణతంత్ర మండప్ అని, అశోక్ హాల్ ను అశోక్ మండప్ అని పేరు మార్చినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ అవార్డుల ప్రదానం వంటి కీలక కార్యక్రమాలు దర్బార్ హాల్‌లోనే జరుగుతుంటాయి. దర్బార్ అనే పదం కోర్టు, అసెంబ్లీ అనే అర్థాలను ప్రతిబింబిస్తుంది. భారత్‌లో రాజుల కాలంలో, బ్రిటీష్ పాలనలో ఈ దర్బార్ అనే పదం వాడుకలో ఉండేది. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించాక దర్బార్ అనే పదం దాని ప్రాముఖ్యతను కోల్పోయింది. గణతంత్ర అనే పదం స్వతంత్ర భారతంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. అందువల్లా దర్బార్ హాల్ పేరును గణతంత్ర మండప్ అని మారుస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇక 'అశోక్ హాల్' అనే పేరును అశోక్ మండప్ అని మార్చడంపై కూడా కేంద్రం వివరణ ఇచ్చింది. అశోక్' అనే పదానికి బాధల నుంచి విముక్తి పొంది స్వేచ్ఛను పొందడం అనే అర్థం వస్తుందని పైగా అశోక అనే పేరు గొప్ప రాజు అయిన 'అశోక చక్రవర్తి పేరును ప్రతిబింబిస్తుందని కేంద్రం తెలిపింది. జాతీయ జెండాలో అశోక చక్రం ఉన్న విషయాన్ని కూడా గుర్తుచేసింది. అశోక్ హాల్ పేరును 'అశోక్ మండప్ అని మార్చడం భాషలో ఏకత్వాన్ని సాధించడంతో పాటు హాల్ అనే ఆంగ్ల పదాన్ని తొలగించినట్టు అవుతుందని కేంద్ర ప్రభుత్వం వివరించింది. రాష్ట్రపతి భవన్ లో హాల్స్ కు పేరు మార్పుపై ప్రతిపక్ష కాంగ్రెస్ స్పందించింది. 'దర్బార్ అనే కాన్సెప్ట్ లేదు సరే కానీ షెహన్షా కాన్సెప్ట్ ఉంది ఇంట్రస్టింగ్' అని కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా కామెంట్ చేశారు.

## భట్టి విక్రమార్క చదివింది బడ్జెట్టా.. లేక అప్పుల పత్రమా..

మొదటి పేజీ తరువాయి

హామీలు అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా.. ఆరు గ్యారంటీలకు బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు. ఆరు గ్యారంటీలు సహా హామీల అమలుపై చర్చ జరగకుండా కేంద్రాన్ని బద్నాం చేయాలనుకుంటున్నారా.. కేటాయింపులకు సరిపడా ఆదాయం ఎక్కడి నుంచి నిధులు సమకూరుస్తారో బడ్జెట్ లో చూపకపోవడం విడ్డూరం. రూ. లక్షన్నర కోట్లతో నిర్మిస్తామన్న మూసీ రివర్ ఫ్రంట్ కు బడ్జెట్ లో పైసా కేటాయించని కాంగ్రెస్ నేతలా కేంద్రంపై విమర్శలు చేసేది? హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ కు మాటలు ఎక్కువని బడ్జెట్ చూస్తే అర్థమవుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చు పెడతారా అంటూ ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. కేంద్ర ప్రభుత్వం కూడా బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. అయితే, బీహార్, ఏపీ రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ రెండు రాష్ట్రాలకు ఎక్కువ మొత్తంలో కేటాయింపులు చేసింది. ఈ నేపథ్యంలో మిగతా రాష్ట్రాల నుంచి ప్రతిపక్ష నేతలు పెద్ద ఎత్తున ఎన్డీయే ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మాదిరిగా వివక్ష చూపడం సరికాదంటూ దుయ్యబట్టారు. కేవలం ఈ రెండు రాష్ట్రాలకే కాదు కేంద్రం ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలన్నారు. ఇటు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కూడా ఖండించారు. ప్రెస్ మీటి పెట్టి కేంద్ర ప్రభుత్వ తీరును ఖండించారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీకి అధిక నిధులు కేటాయించినప్పుడు తెలంగాణకు ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు. అదేవిధంగా అన్ని రాష్ట్రాల్లో ఐఐఎం ఉన్నప్పుడు తెలంగాణకు మాత్రమే ఇయ్యబోమంటూ లేఖ ఎలా రాస్తారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడే కాదు. ఆది నుంచి కూడా మోదీ తెలంగాణ వివక్ష చూపుతున్నారన్నారు.

## వెలుగులోకి నీట్ పేపర్ లీక్ కేసులో సీబీఐ కీలక సమాచారం

న్యూ ఢిల్లీ, జులై 25 (తీన్మార్ న్యూస్): నీట్ యూజీ 2024 పేపర్ లీక్ కేసులో సీబీఐ దర్యాప్తులో కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. తాజాగా సీబీఐకి అందిన సమాచారం ప్రకారం విద్యార్థులు నీట్ ప్రశ్నపత్రాలను రూ.35 నుంచి 60 లక్షలకు కొనుగోలు చేశారు. నిందితులు ఈ పేపర్లను బీహార్ విద్యార్థులకు రూ.35 నుంచి 45 లక్షలకు విక్రయించగా, బీహార్ వెలుపలి విద్యార్థులకు రూ.55 నుంచి 60 లక్షలకు విక్రయించారు. విచారణలో 150 మందికి పైగా విద్యార్థులు పేపర్లు కొనుగోలు చేసినట్లు ఆధారాలు లభించాయి. గుజరాత్‌లోని గోద్రా, మహారాష్ట్రలోని లాతూర్, హజారీబాగ్, పట్నా ఇతర నగరాల్లోని వివిధ ప్రాంతాలలో ఈ విక్రయాలు జరిగినట్లు సీబీఐ దర్యాప్తు నివేదికలో వెల్లడైంది. పట్నాలోని 35 మంది విద్యార్థులకు సమాధానాలతో కూడిన ప్రశ్నా పత్రాలను అందించారని సీబీఐ తన దర్యాప్తు నివేదికలో పేర్కొంది. అయితే ప్రశ్నాపత్రాలు కొనుగోలు చేసిన 150 మంది విద్యార్థుల్లో సగం మంది మెరుగైన మార్కులు సాధించలేదని తెలుస్తోంది. దర్యాప్తులో ఎన్‌టీఏ పలువురు అనుమానిత విద్యార్థుల పేర్లను ఆర్థిక నేరాల విభాగానికి పంపింది. ఈఓయూ ఆ విద్యార్థులను విచారించింది. మరోవైపు నీట్ పేపర్ లీక్ కేసులో ధన్‌బాద్‌లో అరెస్టయిన అవినాష్ కుమార్ అలియాస్ బంటీని ఆరు రోజుల పోలీసు రిమాండ్‌పై సీబీఐకి అప్పగించాలని పట్నా ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఇతనిని జూలై 30 వరకు సీబీఐ విచారించనుంది.

## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కొండా

మొదటి పేజీ తరువాయి

స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యల పట్ల మంత్రి కొండా సురేఖ స్పందించారు. దివ్యాంగుల పై స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయన్న మంత్రి, ఒక ఉన్నతమైన స్థానంలో ఉండి, పర్యవసనాలను ఆలోచించకుండా మాట్లాడటం తగదన్నారు. తమ మాటల ద్వారా సమాజానికి ఎలాంటి సందేశం వెళుతుందో దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. శారీరక సామర్థ్యం కంటే మానసిక సామర్థ్యమే ముఖ్యమని స్మితా సబర్వాల్ గుర్తించాలని మంత్రి సురేఖ అన్నారు. గొప్ప సంకల్ప బలంతో శారీరక దుర్భలత్వాన్ని జయించి ఈ ప్రపంచానికి స్ఫూర్తిప్రదాతలుగా నిలిచిన మహోన్నత వ్యక్తులెందరో ఉన్నారనే విషయాన్ని స్మితా సబర్వాల్ గమనించాలన్నారు మంత్రి సురేఖ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వివక్షకు తావులేదని, అన్ని వర్గాల హక్కులకు రక్షణ ఉంటుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ బృందంతో కేటీఆర్ లోయర్ మానేరు డ్యాం సందర్శన



మొదటి పేజీ తరువాయి

ఆరోపణలపై ఆయన స్పందించారు. ఏటా వృథాగా పోతున్న వందల టీఎంసీల నీళ్లను ఒడిసి పట్టేందుకే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ చేపట్టారు. మేడిగడ్డలో జరిగిన చిన్న సంఘటనను భూతద్ధంలో చూపి కాళేశ్వరంను విఫల ప్రాజెక్ట్ అని చూపే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఎనిమిది నెలలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్షలాది మంది రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిగ్గా గతేడాది ఇదే రోజు ఎల్ఎండీలో 12 టీఎంసీలకు పైగా నీళ్లు ఉన్నాయి. పంపింగ్ సరైన సమయంలో చేసి ఎల్ఎండీ పూర్తి కెపాసిటీని నింపి రైతులకు భరోసా ఇచ్చామని చెప్పారు. ఈ ఏడాది 45 శాతం వర్షపాతం తక్కువ నమోదైంది. కానీ ఇప్పటి వరకు పంపింగ్ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ వద్ద లక్షల క్యూసెక్కుల నీళ్లు కిందికి వృథా పోతుంటే ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకే నీటి పంపింగ్ పై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే మేము ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు బయలుదేరాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎండిపోతున్న ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ సహా అన్ని రిజర్వాయర్లను నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. రాజకీయపరమైన కక్షతో మీరు పంపింగ్ స్టార్ట్ చేయకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. తర్వాత ఈ ప్రభుత్వం వర్షం తక్కువ పడిందంటూ, వర్షాలు లేవంటూ సాకులు చెప్పి రైతులకు, ప్రజలకు నష్టం చేసే ప్రయత్నం చేసే అవకాశం ఉంది అని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

### మేడిగడ్డ లీవిగా నిలబడింది -కేటీఆర్

కన్నెపల్లి దగ్గర పంప్ ఆన్ చేస్తే మొత్తం రిజర్వాయర్లు నిండుతాయి. మొత్తం రిజర్వాయర్లలో 140 టీఎంసీలకు గాను 35 టీఎంసీలు కూడా నిండి లేదు. మేడిగడ్డ నుంచి పెద్ద ఎత్తున నీటిని పంపింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. మల్లన్న సాగర్‌లో 50 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 15 టీఎంసీలు నింపితే ప్రజలకు మంచి నీటిని ఇబ్బందులు కూడా ఉండవు. కానీ ఇవన్నీ పక్కన బెట్టి కేసీఆర్ ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారు. మేడిగడ్డ ఏదో కొట్టుకుపోతుందని, లక్షల కోట్లు నీటి పాలు అయ్యాయంటూ 8 నెలలుగా మీరు చేసిన ప్రచారం వట్టిదేనని తేలిపోయింది. ఎండుతున్న రిజర్వాయర్లు, మండుతున్న రైతుల గుండెల పరిస్థితిని ఈ శాసనసభ సమావేశాల్లోనే ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకే మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చాం. నీటి పంపింగ్ ఎందుకు చేయటం లేదంటూ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం. పది లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని మేడిగడ్డ లీవిగా నిలబడింది.

రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల జీవితాలతో చెలగామటం ఆడవద్దని సీఎంకి విజ్ఞప్తి చేస్తున్నా. వాతావారణం అనుకూలిస్తే అన్ని బ్యారేజ్‌లను సందర్శిస్తాం. ఎండుతున్న రిజర్వాయర్లు, రైతుల వెతలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు మీడియా కూడా ఈ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నా అని కేటీఆర్ అన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలపై కొత్తధనం ఏది..?

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ఆసరా పెన్షన్‌ల ప్రస్తావన తేకుండా వితంతువులు, వృద్ధులు, వికలాంగులను ప్రభుత్వం నిరాశపర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారుకు పేదల ప్రభుత్వం అని చెప్పుకునే అర్హత లేదని అన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చారని, బడ్జెట్‌లో ఆ విషయాన్ని కూడా ఎక్కడా ప్రస్తావించలేదని హరీష్‌రావు ఆరోపించారు. ఆర్భాటంగా అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఆరు గ్యారెంటీ ఊసెత్తలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గొప్పలకు పోయిన కాంగ్రెస్ సర్కారు.. బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే తేకపోవడం దారుణమని అన్నారు. బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీలా ఉన్నదని, ఇది రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపే బడ్జెట్ అని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్‌లు పెంచుతామని ఎన్నికల్లో హామీలు ఇచ్చారని, వృద్ధుల పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని చెప్పి.. బడ్జెట్‌లో ఆ ప్రస్తావన ఎందుకు చేయలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఓట్లు దండుకున్న సర్కారు.. ఇప్పుడు రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడలేదని, మాయమాటలతో విద్యార్థులను మోసం చేసిందని హరీష్‌రావు మండిపడ్డారు. ఆటో కార్మికులకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పారని, ఇప్పుడు ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వైఖరి కారణంగా ఇప్పటికే 50 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట తప్పడం ద్వారా ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు.

## మహిళలకు మరో పథకం వర్తింపజేయనున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మహిళలకు మరో పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. 63 లక్షల మంది మహిళలను విజయవంతమైన వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం రూపకల్పన చేసినట్లు వెల్లడించింది. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం అనే మార్గాల ద్వారా రూ. లక్ష కోట్ల ఆర్థిక సాయాన్ని అందిస్తామని అనౌన్స్ చేసింది. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్ లలో మెలకువలు పెంపొందించే విధంగా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపింది. మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్న తరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5వేల గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ధి చేకూరే విధంగా కార్యచరణ చేపట్టి, రాబోయే ఐదేళ్లో 25వేల సంస్థలకు విస్తరించడానికి కృషి చేస్తామని తెలిపింది.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు

మొదటి పేజీ తరువాయి

డొల్ల బడ్జెట్! అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో రైతులకు కత్తిరింపులు, అన్నదాతలకు సున్నం పెట్టారంటూ ఆయన ఆక్షేపించారు. ఆడబిడ్డలకు అన్యాయం, మహాలక్ష్మలకు మహామోసం. అవ్వా,తాతలకు, దివ్యాంగులకు, నిరుపేదలకు, నిస్సహాయులకు మొండిచేయి చూపారంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. పెన్షన్ల పెంపు మాటెత్తలేదు, దళితులకు దగా, గిరిజనులకు మోసం అంటూ కేటీఆర్ మండిపడ్డారు. అంబేద్కర్ అభయహస్తం ఊసులేదు, శూన్యహస్తమే మిగిలిందని, బడుగు బలహీన వర్గాలకు భరోసాలేదని వృత్తి కులాలపై కత్తికట్టారని ఆరోపించారు. మైనార్టీలకు ఇచ్చిన మాటలన్నీ నీటి మూటలయ్యాయని, నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని, 4 వేల రూపాయల భృతి జాడా పత్తా లేదంటూ విమర్శలు ఎక్కుపెట్టారు కేటీఆర్. చివరకు విద్యార్థులపై కూడా వివక్ష చూపారని, 5 లక్షల రూపాయల భరోసా కార్డు ముచ్చటే లేదని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. హైదరాబాద్ అభివృద్ధిపై శ్రద్ధలేదని, మహానగర మౌలిక వసతులకు నిధుల్లేవని తూర్పారబట్టారు. నేతన్నకు చేయూత లేదని, ఆటో అన్నలకు అండదండ లేదన్నారు. ఆత్మహత్యపాలైన కుటుంబాలకు ఆదుకోవాలన్న మానవీయ కోణమే కనిపించ లేదన్నారు. మెంత్తంగా పసలేని దిశలేని, దండగమారి బడ్జెట్ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## మైనింగ్‌పై పన్ను హక్కు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదే

మొదటి పేజీ తరువాయి

వెలువరించింది. మైనింగ్ ఆపరేటర్లు కేంద్ర ప్రభుత్వానికి ఇస్తున్న రాయల్టీ పన్ను కాదు అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇక మైనింగ్‌తో పాటు ఖనిజ తవ్వకాల కార్యకలాపాలపై పన్ను వసూల్ చేసే హక్కు రాష్ట్రాలకు ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ధర్మాసనంలో సీజేఐ డీవై చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ హృషికేశ్ రాయ్, అభయ్ ఎస్ ఓకా, బీవీ నాగర్నత, జేబీ పర్ధివాలా, మనోజ్ మిశ్రా, ఉజ్వల్ భుయాన్, సతీష్ చంద్ర శర్మ, అగస్టిన్ జార్జ్ మాసి, జస్టిస్ నాగరత్న ఉన్నారు. రాష్ట్రాల హక్కులను సమర్థిస్తూ సుప్రీంలో 8:1 తేడాతో ధర్మాసనం అనుకూల తీర్పునిచ్చింది. జస్టిస్ నాగరత్న ఒక్కరే రాష్ట్రాల హక్కులకు వ్యతిరేకంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. 1989లో ఇండియా సిమెంట్ వర్సెస్ తమిళనాడు సర్కారు కేసులోఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. మెజారిటీ న్యాయమూర్తులు చెప్పిన అభిప్రాయాలను జస్టిస్ బీవీ నాగర్నత వ్యతిరేకించారు. సీజేఐ చంద్రచూడ్ తీర్పును చదువుతూ రాయాల్టీని పన్నుగా చూడలేమని, ఇండియా సిమెంట్స్ కేసులో రాయాల్టీని పన్నుగా చూపడడం సరికాదు అని, ప్రభుత్వాన్ని చెల్లించే పేమెంట్స్‌ను పన్నులుగా చూడలేమని వెల్లడించారు. మైనింగ్ సంబంధిత అంశాల్లో పన్ను విధించే రాష్ట్రాల హక్కులను కొట్టిపారేయలేమని ధర్మాసనం అభిప్రాయపడింది.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

ప్రారంభం అయిన తర్వాత కూడా కేసీఆర్ అసెంబ్లీ వైపు రాలేదు. ఈ క్రమంలోనే కేసీఆర్ సభకు ఎందుకు రావటం లేదు అంటూ అధికార కాంగ్రెస్ పార్టీ సభలో టార్గెట్ చేసింది. ముఖం చెల్లక రావటం లేదని తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసినా కేసీఆర్ స్పందించటం లేదంటూ కౌంటర్ చేసింది. ఈ క్రమంలోనే బడ్జెట్ ప్రవేశపెడుతున్న రోజు కేసీఆర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకుని సభకు వచ్చారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా లేదా అనే అంశంపై కొన్ని రోజులుగా హాట్ డిస్కషన్ నడుస్తుంది. ఈ క్రమంలోనే బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు సభకు రావటం ఆసక్తిగా మారింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అగ్నికి ఆజ్యం పోస్తున్న ప్రధాని

బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా రిజర్వేషన్ కోటాకు సంబంధించి తన నిర్ణయాన్ని సమర్థించుకోవడంలో తప్పు లేకపోవచ్చు. దానికి తగ్గ కారణాలను సంయమనంగా వివరించి ఉండాల్సింది. కానీ, దేశంలో చెలరేగిన నిరసనలపై ఆమె అగ్నికి ఆజ్యం పోసేలా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆందోళనకారులను రజాకార్లతో పోల్చారు. 1971లో బంగ్లాదేశ్‌లో స్వతంత్ర పోరాటం జరిగింది. ఆ సమయంలో స్వతంత్ర ఉద్యమాన్ని రజాకార్‌లు అణిచివేయాలని చూశారనే వాదన ఉంది. అందుకే ఆ పేరు వింటేనే బంగ్లాదేశ్ ప్రజలు మండిపడతుంటారు. అలాంటిది, తూర్పు పాకిస్థాన్‌కి చెందిన ఈ రజాకార్ దళంతో ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోల్చడమే ఇప్పుడు మరింత ఆగ్రహానికి కారణమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాని హసీనా చేసిన వ్యాఖ్యలు చూస్తే.. 'స్వాతంత్ర్య సమరయోధుల మనవళ్లకు కాకపోతే కోటా బెనిఫిట్స్ ఎవరికి దక్కాలి? అని హసీనా ఆందోళనకారులను ఉద్దేశించి ప్రశ్నించారు. రజాకార్ల మనవళ్లకు రిజర్వేషన్లు ఇవ్వాలా? అన్నారు. ఇక, నిరసనకారులు ప్రభుత్వం నిర్ణయానికి కట్టుబడి ఉండకపోతే, నేను ఏమీ చేయలేను అన్న ఆమె? నిరసనను కొనసాగించవచ్చనీ? నిరసనకారులు ఆస్తులను పాడు చేసినా లేదా పోలీసులపై దాడి చేసినా, చట్టం తన పని తాను చేస్తుందని? ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయలేదని వెల్లడించారు. ఇక్కడ, ప్రధాని హసీనా ఉద్దేశం. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి వారసుల ప్రయోజనాలను కాపాడటమే అయినప్పటికీ రజాకార్ అనే పదాన్ని వాడటం ప్రజల్లో ఆగ్రహానికి కారణం అయ్యింది. నిజానికి, బంగ్లాదేశ్‌లో ఉన్న రిజర్వేషన్ పాలసీ ప్రకారం, 10శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. దీనికి అదనంగా ఇప్పుడు 30 శాతం స్వతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన వ్యక్తులకు రిజర్వేషన్ కల్పిస్తూ హసీనా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఈ పద్ధతిని సంస్కరించి ప్రతిభ ఆధారంగా మొదటి, రెండో శ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని విద్యార్థులతో పాటు ప్రజలు కూడా ఆందోళన చేపట్టారు. బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో దీనిపై పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహిస్తుండగా రాను రానూ దేశవ్యాప్తంగా ఉన్న ఇతర యూనివర్సిటీలకు కూడా ఉద్యమం వ్యాపించింది. అయితే, విద్యార్థి కేంద్రంగా నడుస్తున్న ఈ ఉద్యమాన్ని రజాకార చర్యలతో పోల్చడం ఇప్పుడు మరింత ఉద్రిక్తతలకు దారి తీసింది. వెళితే.. బంగ్లాదేశ్ చరిత్రని రజాకార్‌లను విడదీసి చూడలేని పరిస్థితి. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటం జరిగింది. పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వాతంత్ర్యం కావాలని అందరూ బంగ్లాదేశ్ ప్రజలు ఉద్యమించారు. ఆ సమయంలోనే పాకిస్థాన్ ఆర్మీ ఈ ఉద్యమాన్ని అణిచివేసేందుకు పారామిలిటరీ ఫోర్స్‌ని రంగంలోకి దింపింది. ఈ దళాన్ని రజకార్ల దళం అంటారు. ఈ సైన్యంలో పాకిస్థాన్‌కి మద్దతుగా ఉన్న బెంగాలీలతో పాటు, ఉర్దూ మాట్లాడే బిహారీలు కూడా ఉన్నారు. అయితే, వీళ్లు చేయని దారుణమంటూ లేదని చరిత్ర పుస్తకాలు చెబుతున్నాయి. అత్యాచారాలు, మూక హత్యలు, దాడులతో ఉద్యమకారులపై విరుచుకుపడ్డారు రజాకార్లు. ఈ దాడుల్లో లక్షలాది మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత స్వాతంత్ర్యం సాధించినప్పటికీ.. ఈ ఉద్యమం మాత్రం చరిత్ర పుటల్లో చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. అయితే, ఆ ఉద్యమం సమయంలో అరాచకాలు చేసిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోడానికి వీలుగా 2010లో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ప్రత్యేంగా ఓ ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. కాగా.. ఇంత దారుణమైన చరిత్ర ఉన్న రజాకార్లతో ఆందోళనకారులు పోల్చడమేంటని కొందరు గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిస్థితులు అదుపు తప్పుతుంటే వాటిని సరి చేయాల్సింది పోయి ప్రభుత్వం ఇంకా రెచ్చగొడుతోందనే విమర్శలు వస్తున్నాయి. అయితే, దేశవ్యాప్తంగా ఇప్పటికే కర్ఫ్యూ విధించింది హసీనా ప్రభుత్వం. చాలా చోట్ల భద్రతా బలగాలు మోహరించి ఆందోళనకారులను కట్టడి చేస్తోంది. గొడవలు చేసే వాళ్లు కనిపిస్తే కాల్చి పారేయండి అంటూ ఆదేశాలు జారీ చేశారు. ఒక విధంగా, హసీనా ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ చారిత్రకంగా జరిగిన అన్యాయాలను పరిష్కరించడానికి ఆమె వ్యూహంలో భాగంగా ఉంది. ఆమె పార్టీ ఎన్నికల వాగ్దానాల్లో ఇది ప్రముఖంగానూ కనిపించింది. అయితే, సదరు ట్రిబ్యునల్ చాలా మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. ఇందులో ప్రధానంగా ఇప్పుడు నిషేధించబడిన జమాత్-ఇ-ఇస్లామీ పార్టీకి చెందినవారు ఉన్నారు. 2019 డిసెంబర్‌లో, ప్రభుత్వం రజాకార్లుగా గుర్తించబడిన 10 వేల 789 మంది వ్యక్తుల జాబితాను ప్రచురించింది. ఇది ఈ రజాకార్ల సహకారులకు మొదటి అధికారిక గుర్తింపుగా గుర్తించబడింది. ఈ జాబితాలో ప్రముఖ వ్యక్తులు ఉన్నారు. భవిష్యత్ తరాలు వారి చర్యల చారిత్రక సందర్భాన్ని అర్థం చేసుకునేలా హసీనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అయితే, ఇందులో రాజకీయ కోణం ఉందనే వాదన కూడా బలంగానే వినిపిస్తోంది. ఇక, రాజకీయాల మాట అటుంచితే, ఈ రిజర్వేషన్ పాలసీ స్వతంత్ర సమరయోధుల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా సామాన్యులను ఉద్యోగ అవకాశాలకు దూరం చేస్తుందనే విమర్శలను ఎదుర్కుంటోంది. ఇక, బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌ల అంశం గతంలోనూ వివాదాస్పదమైంది. 1972లో ఇది అమల్లోకి తీసుకొచ్చిన సందర్భంలో?. విమర్శలు రావడంతో ఈ రిజర్వేషన్ పాలసీని 2018లో పక్కన పెట్టేశారు. అయితే, ఇటీవల ఐదో సారి ప్రధానిగా పీఠం ఎక్కిన తర్వాత ఈ రిజర్వేషన్‌లను అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు. సుప్రీంకోర్టు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించినప్పటికీ ప్రభుత్వం మాత్రం పట్టుదల వదల్లేదు. కచ్చితంగా అమలు చేస్తామని తేల్చి చెప్పారు. దేశంలో అల్లర్లు మరింత ఉద్ధృతంగా మారాయి. జులై 19న ఆందోళనకారులను అదుపు చేసేందుకు పోలీసులు కాల్పులు, బాష్పవాయు గోళాలను, రబ్బర్ బుల్లెట్లను, పెద్ద శబ్దాలు చేసే గ్రనేడ్లను ప్రయోగించారు. అయినా పరిస్థితి సద్దుమణగలేదు. దాంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో సైన్యాన్ని రంగంలోకి దించింది. ఢాకాలో ఇంటర్నెట్, మొబైల్ సేవలను నిలిపివేశారు.

# ప్రయివేట్ అస్పత్రులపై కొరడా

**కలెక్టర్, డీఎమ్ఎచ్వో అదేనుసారం 2ఆస్పత్రులు సీజ్**

**ప్రైవేట్ హాస్పిటల్స్ నియమ నిబంధనలు పాటించాలి**

**వైద్యాధికారిణి నాగిని**




నేరేడుచర్ల, జులై 25 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణంలో అనుమతులు లేని రెండు ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేసినట్లు వైద్యాధికారిణి నాగిని తెలిపారు. గురువారం నేరేడుచర్ల లో డీ ఎమ్ ఎచ్ వో కోటాచలం ఆదేశానుసరం తనిఖీ చేశారు. ఈ క్రమంలో




నిబంధనలు పాటించని, అనుమతులు లేని, వైద్యులు అందుబాటులో ఉండని నేరేడుచర్ల లో శ్రీ అమ్మ హాస్పటల్, శ్రీ సాయి శ్రీనివాస హాస్పటల్‌లను కలెక్టర్, డీ ఎమ్ ఎచ్ వో ఆదేశానుసరం సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటించి నడిపించాలని, డాక్టర్స్ లేకుండా, ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ లేకుండా హాస్పటల్స్ నడిపిస్తూ, ఇన్ పేషంట్ లకు ట్రీట్ మెంట్ అందిస్తున్నందున, అనుమతులు లేకుండా హాస్పటల్ ను నడిపితే మూసివేయమని అధికారుల ఆదేశానుసారం సీజ్ చెయ్యడం జరిగిందని తెలిపారు. సి ఎచ్ వో శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య సందర్శించి, హాస్పటల్ రిజిస్ట్రేషన్ గురించి, ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్, డ్యూటీ డాక్టర్స్ గురించి అడిగి పర్యవేక్షణ చేయటం జరిగింది.

# బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు

పెబ్బేరు, జులై 25 (తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ పెబ్బేర్ రూరల్ మండల్ కార్యవర్గ సమావేశం గుమ్మడం గ్రామంలో మండల అధ్యక్షుడు నేతుల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మండల కార్యవర్గ సమావేశంలో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి అదేవిధంగా మండలంలోని వ్యవసాయ సమస్యల గురించి రాజకీయ సమస్యల గురించి తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది. మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ రేపు జరగబోయే అన్ని స్థానిక ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ తరఫున అభ్యర్థులుగా నిలబడడానికి కార్యకర్తలందరూ సంసిద్ధులు కావాలని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని వేమారెడ్డి పాల్గొని మండలంలోని ముఖ్య నాయకుల ఉద్దేశించి పార్లమెంట్ ఎలక్షన్ లో టిఆర్ఎస్ బలహీన పడిందని అదేవిధంగా ఏడు నెలల కింద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎలక్షన్ ముందు ఒక మాట ఓట్లు వేయించుకొని అధికారంలో వచ్చిన తర్వాత ఒక మాట ప్రజలను మోసగించే విధంగా ప్రజలను తమ పార్టీకి ఓట్లు వేయడానికి ఉపయోగించుకుని సాధ్యం కానీ హామీలను ఇవ్వడం జరిగింది కాబట్టి ప్రజలందరూ స్థానిక ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకి అండగా నిలబడాలని వారు కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మరో అతిథి అయినటువంటి సర్పంచుల మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత విధానాల గురించి గత ప్రభుత్వము టిఆర్ఎస్ మోసపూరిత విధానాల గురించి కార్యకర్తలకు వివరించడం



జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్స్ వెంటనే నిర్వహించాలని గ్రామాలు అభివృద్ధి చెందుతున్న దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పడం జరిగింది ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి ఓబీసీ మర్చే వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎలక్షన్ కు ముందు ఏదైతే బీసీలకు ఉన్నటువంటి 23శాతం రిజర్వేశాన్ని 42 శాతానికి పెంచి వెంటనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు నాగరాజు యాదవ్ రఘు శ్రీరంగాపూర్ మాజీ బిజెపి అధ్యక్షులు వెంకటస్వామి మండల ఉపాధ్యక్షులు ప్రకాష్ శెట్టి దేవేందర్ నాయుడు మండల సీనియర్ నాయకులు మురళి చారి మండలంలోని వివిధ గ్రామాల భూత అధ్యక్షులు కిరణ్. గోవిందు శివ సాయి కుబేర్ శ్రీనివాస్ గౌడ్ వీరశేఖర్ పురుషోత్తం వెంకటేష్ వడ్ల రామయ్య వీరస్వామి నాయుడు తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కబ్రస్తాన్ స్థలాన్ని ఆక్రమనపై చర్యలు చేపట్టాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బర్ డిమాండ్**

ఆత్మకూర్, జులై 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో కబ్రాస్తాన్ స్థలాన్ని తవ్విన వ్యక్తులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 2,517 లో కబ్రిస్తాన్ స్థలాన్ని సమాధులను కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వెంచర్ల అభివృద్ధి కోసం కబ్రిస్తాన్ స్థలంలో బాట వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఈ వ్యక్తులు రాజకీయ ప్రొద్దు బలంతో సమాధులను తెరవడం జరిగిందని ఈ సమస్య గత ఐదు రోజుల నుండి నడుస్తున్న ఇప్పటికి నిందితులను అరెస్టు చేయలేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా





అణగారిన వర్గాల పక్షాన ఏ కులమైన ఏ మతమైనా వారి యొక్క సమస్యల్ని వివాదాస్పందం చేస్తే ఊరుకునేది లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. సమాధులను తవ్విన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిందితులను అరెస్టు చేయాలని అట్లాగే కబ్రిస్తాన్ స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఆయన కోరారు. ఈ సమస్యపై ఆత్మకూర్ తాసిల్దార్ రాజుకి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్ రాజు,జిల్లా కమిటీ అధ్యక్షులు ఆర్ న్ రమేష్, బి వెంకటేష్, సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్ అజయ్,ఏ బుచ్చన్న మరియు ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు గయసుద్దీన్, వహీద్ ఆలీ,హుస్సేన్, ఇమ్రాన్, ఇస్మాయిల్, ఖాదిర్, షాకీర్, ఫిరోజ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరారెడ్డిది విలువలతో కూడిన రాజకీయం

**- ప్రశాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా చూడాలి**

**- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల**

ఆత్మకూర్, జులై 25 (తీన్మార్ న్యూస్): విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి దివంగత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి అనిఆత్మకూరు మండలం మాజీ మండల అధ్యక్షులు రహమతుల అన్నారు వీరారెడ్డి 77వ జయంతి వేడుకలు ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వేరారెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా చూడాలని ఉందని రాబోయే ఎన్నికల్లో అధిష్టానం ప్రశాంత్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్మహేశ్వర్



రెడ్డి గణేష్ ముదిరాజ్ మెకానిక్ షబ్బీర్, వెంకట్ నర్సు మాజీ ఎంపీటీసీమొగిలి గంగాధర్ గౌడ్ రేచింతల విష్ణు అమర చింత తిరుమ లేష్ జూరాల సర్పంచ్ మహిమదు, మచ్చేందర్ గౌడ్ పిన్నంచర్ల, రాఘ వేంద్ర గౌడ్, సాయి, అమరచింత విష్ణు జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎస్సై నరేందర్



ఆత్మకూర్, జులై 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో వనమోహత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు వృక్షో రక్షిత రక్షితః ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మన స్థానిక ఎస్సై నరేందర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు రేచింతల గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్, యాదయ్య, రాజు, కృష్ణయ్య,పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు 4016 రూపాయలు ఇవ్వాలి



**ఆత్మకూరులో రోడ్డెక్కిన పెన్షన్ దారులు**

ఆత్మకూర్, జులై 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో గాంధీ చౌరస్తాలో ఆందోళనకు దిగిన పెన్షన్ దారులు పెన్షన్ ఇవ్వడంలో పోస్ట్ ఆఫీస్ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని వివిధ గ్రామాలకు చెందిన పెన్షన్ దారులు గురువారం రోజు ఆత్మకూరు గాంధీ చౌరస్తాలో ధర్నాకు దిగారు. వివిధ గ్రామాలకు చెందిన వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్లు సక్రమంగా ఇవ్వడం లేదంటూ తమ జీవనం గడిపేది ఎట్లా అంటూ ఆందోళన చేపట్టారు. తమకు పెన్షన్ ఇవ్వాలంటూ మెరుపు సమ్మెకు దిగడంతో ఆత్మకూరులో టెన్షన్ వాతావరణం నెలకొంది. అధికారులు తక్షణమే స్పందించి సాంకేతిక కారణాలవల్ల పెన్షన్ పంపిణీలో కొంత సమయం ఏర్పడిందని త్వరలోనే పెన్షన్ పంపిణీ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు సమ్మెను విరమించారు.

# పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని కానయపల్లి గ్రామంలో జిపి కార్మికులకు ఏడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు గురువారం నాడు సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజు కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 2023 సంవత్సరం సెప్టెంబరు అక్టోబరు నవంబరు డిసెంబరు 2024 సంవత్సరం జనవరి ఫిబ్రవరి జూన్ నెలల పెండింగ్ వేతనాలు కార్మికులకు ఇవ్వాలని ఆయన కోరారు. లేనియెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్మికుడు అనారోగ్యం గురైన ప్రమాదానికి గురైన వైద్య ఖర్చులు గ్రామపంచాయతీ నిధుల ద్వారా కేటాయించి చికిత్స చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మిక సంఘం అధ్యక్షులు బొజ్జన్న తిరుపతయ్య బాలరాజు శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## అబ్బు వెంకటరెడ్డి దశదిన కర్మకు హాజరైన జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్



తాడ్వాయి, జులై 25 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ఇందిరానగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బు వెంకటరెడ్డి దశ దిన కర్మకు హాజరైనా ములుగు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి పార్టీ ఎలావేళలా అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య గారు తాడ్వాయి ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రశేనారెడ్డి తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య మండల ఉప అధ్యక్షులు చల్లా రజినికర్ రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి తుమ్మల రాజేందర్ పెండ్యాల దశరథం చింతల మహిపాల్ చింతల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

### ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం



ఆత్మకూర్, జులై 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామంలో ఆత్మకూరు స్థానిక పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సీసీటీవీ కెమెరా ల ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ శివకుమార్ మాట్లాడుతూ నేరాల అరికట్టేందుకు మరియు జరిగిన నేరాలను గుర్తించుటకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు పట్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని రోడ్డు ప్రమాదాల నివారణకు మరియు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించుటకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని దొంగతనాలు అరికట్టడానికి మరియు జరిగిన దొంగతనం కనుగొనుటకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామంలోని బస్టాండ్ల వద్ద మరియు ప్రధాన కూడల వద్ద మహిళలకు మరియు వృద్ధులకు చిన్న పిల్లలకు మరియు అన్ని వర్గాల ప్రజలకు సీసీ కెమెరాలు వల్ల రక్షణ ఉంటుందని పలు అంశాలపై తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ ఎస్సై నరేందర్ మరియు కానిస్టేబుల్ సురేందర్, జెపి గౌడ్, ఆత్మకూర్ మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు

### మాజీ ఎంపీపీ టి. రఘుప్రసాద్



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి జూలై 25 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి మరొకసారి తీరని ఆన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్దమందడి మాజీ ఎంపీపీ టి.రఘుప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా టి.రఘుప్రసాద్ మాట్లాడుతూ, ఈ బడ్జెట్ లో నైనా తెలంగాణ రాష్టనికి న్యాయం చేస్తారని, తెలంగాణ పారిశ్రామికంగా, పేద ప్రజలకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి పెద్ద పిట వేస్తారోమోనని ఆశించాము అని టి.రఘుప్రసాద్ అన్నారు. కానీ దూరదృష్టం ఇవాళ 48 లక్షల 21 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికి, అందులో పెద్ద ఎత్తున్న కొన్ని రాష్ట్రాలకు పెద్దపీట వేసినప్పటికీ, తెలంగాణప్రస్తావన మాత్రం లేకపోవడం అనేది నిజంగా చాలా బాధాకరమైన విషయం. శోచనీయం. తెలంగాణలో నలుగురు బిజెపి ఎంపీలు గతంలో ఉంటే, ఇవాళ తెలంగాణ ప్రజలు ఆ సంఖ్యను రెట్టింపు చేసి 8 మంది ఎంపీలను గెలిపించినారు.

అయినా కూడా 8 రూపాయలు కూడా తెలంగాణకు ఇవ్వకపోవడం చాలా బాధాకరం. తెలంగాణ ప్రజలను విస్మయపరిచిన అంశం బడ్జెట్లోని అంశాలను చూస్తే ఇది కేంద్ర బడ్జెట్. కొన్ని రాష్ట్రాలకు సంబంధించిన బడ్జెట్ అని అలా అనిపిస్తుంది. కేవలం రెండు రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించడం, మిగతా 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం అనేది నిజంగా బాధాకరమైన విషయం అని టి.రఘు ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టమని ఆంధ్ర ప్రదేశ్ హామీలు మనకు కేంద్ర ప్రభుత్వం ఆనాడు 2014 నుండి అందులో చాలా అంశాలు గత సీఎం గా ఉన్నప్పుడు, గత పది ఏళ్లలో ఒక్కసారి కాదు పలుమార్లు పోయి అభ్యర్థించారు అన్నారు. నిలబెట్టుకోమని కోరిన ప్రయోజనం శున్యం. మనకు పునర్వ్య వ్యవస్థీకరణ చట్ట ప్రకారం, కానీ పేరుకేదో యూనివర్సిటీ ఇచ్చినట్లు గతంలో ప్రకటించారు. కానీ ఇప్పటివరకు డబ్బులు కేటాయించలేదు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడతామని అన్నారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా అన్నారు దానికి ఇప్పటివరకు మోక్షం లేదు. ఈ బడ్జెట్ లో కూడా గుండు సున్నా చూపించారు. కాజిపేట లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అన్నారు. చివరికి అది కూడా ఇవ్వలేదు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పోయి ఒక వ్యాగన్ రిపేర్ షాప్ పెడతామని చెప్పడం చాలా బాధాకరమైన విషయమని పెద్దమందడి మాజీ ఎంపీపీ టి.రఘుప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే 77వ జన్మదిన వేడుకలు

### స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

### వేడుకల్లో పాల్గొన్న కే ప్రశాంత్ కుమార్ రెడ్డి

### మండలంలో మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలి





ఆత్మకూర్, జులై 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మాజీ డిసిసిబి చైర్మన్ ప్రజా నాయకుడు కె.వీరారెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు వీరారెడ్డి తనయుడు నారాయణపేట డిసిసి చైర్మన్ కే ప్రశాంత్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం శ్రీ సాయి వాణి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం వివిధ గ్రామాల ప్రజా నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి ప్రజలకు చేసిన అభివృద్ధి పనులను గురించి కొనియాడారు. ఆయన సేవలు ఎప్పటికీ మర్చిపోలేము స్థానిక నియోజకవర్గాలు మారితే ఆత్మకూరు నియోజకవర్గంకి కే.ప్రశాంత్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పక్షాన ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

### విద్యారంగానికి 35శాతం నిధులు కేటాయించాలి

### ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




హన్మకొండ కేయు, జులై 25 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏబీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యథిగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాని తక్కువ బడ్జెట్ కేటాయించి విద్యార్థులకు అన్యాయం చేయడం జరిగిందని అన్నారు. సీఎం ప్రభుత్వ రేవంత్ రెడ్డి స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ కోరారు. స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నీ విడుదల చేయాలనీ అన్నారు ప్రభుత్వ సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు కాస్మోటిక్ బిల్లులు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్యను అందించాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీకి ఎక్కువ బడ్జెట్ కేటాయించి రెగ్యులర్ వీసీ నీ నియమించి విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉండి విద్యార్థులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయు ఇంచార్జ్ మచ్చ పవన్కళ్యాణ్ కెయూ ఉపాధ్యక్షులు హర్షంచరణ్ కిరణ్ సాయి వెంకటేష్ భరత్ సురేష్ షుకూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసిడి నుండి ఏలోకి మార్చాలి

### తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం



ఏటూరునాగారం, జులై 25 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్ కులస్తులను బిసిడి నుండి బీసీఏలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపుమేరకు ఏటూరు నాగారం తాసిల్దార్ కార్యాలయాల్లో ముదిరాజ్ మహాసభ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ములుగు నియోజక వర్గ ముదిరాజ్ మహాసభ ఇంఛార్జి చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీ డీ నుండి ఏలోకి మార్చి హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ముదిరాజ్ కులస్తులలో చాలామంది ఆర్థిక స్థితిగతులు బాగా లేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ముదిరాజులను గుర్తించి బీసీ డీ నుండి ఏలోకి మార్చి రాజకీయ ఆర్థిక ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల నాయకులు, మత్స్య సొసైటి ఉపాధ్యక్షులు చింతకింది రాజు, ముదిరాజ్ మహాసభ మండల నాయకులు మత్స్య సొసైటి డైరెక్టర్ నకిరబోయిన రమేశ్, చిటమట రమేశ్, గీకురు లింగయ్య, చిటమట మహేందర్, బొగ్గుల నర్సయ్య, బొగ్గుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగు కోటాపై స్మితా సబర్వాల్ అనుచిత వ్యాఖ్యలు

### – సీనియర్ ఐఏఎస్ అధికారి వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

### – భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్



గరిడేపల్లి, జూలై 25 ( తీన్మార్ న్యూస్): సివిల్స్ లో దివ్యాంగులకు అవసరమా అంటూ దివ్యాంగుల కోటాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణలు చెప్పాలని భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో స్మితా సబర్వాల్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి రోడ్డుపై బైఠాయించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వికలాంగులను అవమానపరిచిన స్మితా సబర్వాల్ పై కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని ఆమె ఐఏఎస్ సర్వీస్ ను రద్దు చేయాలని, అంతేకాకుండా వికలాంగుల హక్కుల చట్టం 2016 నిబంధనల మేరకు ఆమెను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి, సంఘం జిల్లా,మండల నాయకులు అశోక్, ఎల్లయ్య, నల్గొండ నరసింహ, మోహిత్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన యువనేత ధనసరి సూర్య



మంగపేట, జులై 25 (తీన్మార్ న్యూస్): గురువారం ములుగు జిల్లా మంగపేట మండల రమణక్కపేట గ్రామానికి చెందిన తోకల సంతోష్ ఇటీవల అనారోగ్యం తో వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి స్వర్గస్తులయ్యారు అని తెలిసి వారి నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని భరోసనిచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఽ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువనేత రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ ధనసరి సూర్య ఈ కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వృక్షం బైక్ పై పడటంతో అక్కడికక్కడే ఒకరు మృతి





ఏటునాగారం, జులై 25 (తీన్మార్ న్యూస్): ఏటునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ జహంగీర్ తన పని నిమిత్తం ఏటూరునాగారం వస్తుండగా మార్గమధ్యంలో ఒక అతి భారీ వృక్షం తన బైక్ పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఇది తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో చెట్లను తొలగించడం జరిగింది. ఇదే సమయంలో అటుగా వెళుతున్న బీఆర్ఎస్ మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తనతో పాటుగా ఉన్న ఏటూర్ నాగారం మాజీ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి బుల్లెట్ ఓదేలు అక్కడ ఆగి మృతదేహాన్ని ట్రాక్టర్ ఎక్కించి ఏటూరు నాగారం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. వర్షాకాలం నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా వంగి ఉన్నటువంటి ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్న చెట్లను ఫారెస్ట్ అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఫారెస్ట్ అధికారులను కోరడం జరిగింది.

# వైకుంఠ దామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలీ

జుక్కల్ : మండలంలోని గుండూర్ జీపీ గ్రామములో పలు ఆభివృద్ధి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరీశీలించారు. ఈ సంధర్భంగా గ్రామములోని వైకుంట దామం, హరితహరం, కంపౌండ్ షెడ్ లు, పల్లె ప్రకృతి వనం , ఆటలాడురునెందుకు ఏర్పాటు చేసిన గ్రౌండ్, ఇలా ఎన్నో పనులను పరీశీలన చేయడం జర్గింది. ప్రస్తుతం వాటిలో గడ్డి ,ముళ్లపొదలు పెర్గడంతో తొలగించాలని జీపీ సెక్రట్రిని ఆదేశించారు , నిర్వహణ సరిగా చేయక పోవడం వలన నిరుపయ్యేగం కల్గకూడదనే గ్రామాల సంధర్శన చేసి నిత్యం సనస్యల పైన గ్రామ ప్రత్యేక అధికారికి పలు చూచనలు సలహలు చేసి వాటిని ఉపయ్యేగం లోకి తీసుకుని రావాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి వాటి స్థితిని చూడటం జర్గిందని, అదేవిధంగా వనమహొత్సవంలో బాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మ్నెక్కలను నాటారు.



మ్నెక్కలు నాటే గుంతలను తవ్విన స్థలం చిన్న గుల్లా గుట్టలోపర్యటించి పరీశీలన చేసారు. గ్రామాలలో నిర్లక్ష్యంగా అధికారులు ఉ ండకుండా గ్రామాల ఆభివృద్ధి పైన దృష్టి కేంద్రికరించాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో , తదితరులు పాల్గోన్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడుకి 20 ఏళ్ల కఠినకారాగార శిక్ష

కాచిగూడ: ఫోక్సో కేసులో నిందితుడుగా ఉన్న ఓ డ్రైవర్ కు 20 ఏళ్ల కఠినకారాగార శిక్ష పడింది. హైదరాబాద్ కాచిగూడ రత్న నగర్ లో నివాసం ఉంటున్న మల్సారాజుల ప్రవీణ్ (28) వృత్తి రీత్యా డ్రైవర్. 2017 లో ప్రవీణ్ కుమార్ ఓ మైనర్ బాలిక పై అత్యాచారానికి ఒడిగట్టాడు. అప్పుడు కాచిగూడ పోలీసులు ప్రవీణ్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ అనంతరం ఈ కేసు తీర్పు వెలుబడింది. నాంపల్లి హకా భవన్ లోనో ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జ్ పి పుష లత , నిందితుడి ప్రవీణ్ కు ఈ శిక్ష విధించారు. శిక్ష తో పాటు 5000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారు.

# పెద్దవాగు ప్రాజెక్టు గండికి అసలు కారకులెవరు

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు గండికి అసలు కారకులెవరు.? రెండు తెలుగు రాష్ట్రాల నడుమ ఉన్న ఈ ప్రాజెక్టుకు భారీ గండి పడి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లడానికి బాధ్యులెవరు.? ఈ గండి పడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్లక్షమే కారణమా.? లేక తెలంగాణ ప్రభుత్వ ఏమరుపాటు కారణమా..? ఇప్పుడు ఈ ప్రశ్నలు ఇరు రాష్ట్రాల ప్రజల మెదళ్లను తొలుస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు పడిన భారీ గండితో రూ.150 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. 1975వ సంవత్సరంలో ఈ మధ్యతరహా ప్రాజెక్టును నాటి రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామ సమీపంలో ఈ ప్రాజెక్టు నిర్మితమైంది. అయితే రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ ప్రాజెక్టు తెలంగాణలో మిగిలిపోగా దీని కింద సాగయ్యే ఆయకట్టు మొత్తం ఆంధ్రప్రదేశ్ లో భాగమైంది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఇరు రాష్ట్రాలతో అనుబంధం ఏర్పడింది. తాజాగా భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల సామర్థ్యం, క్రస్ట్ గేట్ల పని తీరుపై రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పెద్ద వాగు ప్రాజెక్టుకు గండి పడిన తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చీఫ్ ఇంజనీర్లు ఎస్ఈ, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈలు క్షేత్ర స్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో నలుగురు అధికారులను బాధ్యులను చేస్తూ వారికి మెమోలు జారీ చేసినట్లు తెలుస్తోంది. పెద్దవాగు ప్రాజెక్టుకు గండి కారణంగా సుమారు రూ.150 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. గండి కారణంగా వరద పోటెత్తి కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఊళ్లకు ఊళ్ళు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సి వచ్చింది. కాగా పెద్ద వాగు ప్రాజెక్టు పరిశీలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రత్యేక బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలనకు రానున్నాయి. పెద్దవాగు ప్రాజెక్ట్ 1975లో ప్రారంభమై 1981 లో నిర్మాణం పూర్తి చేసుకుందని మంత్రుల తుమ్మల తెలిపారు. రాష్ట్ర విభజన తో ప్రాజెక్ట్ తెలంగాణలో, ఆయకట్టు ఆంధ్రాలో ఉందన్నారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ప్రాజెక్ట్ కట్ట కోతకు గురైందని చెప్పారు. "గుబ్బల మంగమ్మ అటవీ ప్రాంతంలో 31 సెంటి మీటర్ల భారీ వర్షం వల్ల 80 వేల క్యూసెక్కుల వరద నీరు పోటేత్తడంతో కట్ట మూడు చోట్ల గండ్లు పడి వరద నీరు సమీపంలోని గుమ్మడివల్లి, కొత్తూరు, నారాయణపురం గ్రామాలతో పాటు వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలను ముంచెత్తింది. తెలంగాణ ప్రాంతంలో పంట నష్టపోయిన రైతులని ఆదుకోవటానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఉన్నారు" అని తుమ్మల చెప్పారు. "ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో గతంలో 1989 లో ఈ ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిపోయింది. మళ్ళీ 35 ఏళ్ల తరువాత భారీ వర్షాలు, వరదల వల్ల ప్రాజెక్ట్ ఆనకట్ట తెగింది. వరదలో చిక్కిన 30 మందిని ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని కాపాడాం " అని వెల్లడించారు."భారీ వర్షాలు, వరదల వల్ల గండి పడ్డ పెద్దవాగు ప్రాజెక్ట్ స్థితిగతులు, నష్టపోయిన రైతుల గురించి సీఎం రేవంత్ రెడ్డి కి వివరించాం. పెద్దవాగు వరద బీభత్సం వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించాల్సిందిగా సీఎం రేవంత్ సూచన చేశారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పంట నష్టపోయిన రైతులు వివరాలు సేకరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించాం. నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఇన్పుట్ సబ్సిడీ అందజేతపై ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఆస్తి నష్టం జరిగిన వారికి, పంట నష్టం జరిగిన రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం ఇరు రాష్ట్రల అధికారులు సమావేశం నిర్వహించి తగిన కార్యచరణ చేస్తాం." అని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# మూసీ ప్రక్షాళనకు తడిసిమోపెడు

హైదరాబాద్, భాగ్యనగరంలో ఒకప్పుడు మూసీ నదికి ఎంతో ఘనమైన చరిత్ర ఉండేది. దాని మీద ఆధారపడి వ్యవసాయాధారిత పనులు నిర్వహించుకునేవారు. తాగు నీటి అవసరాలు తీర్చడంలోనూ మూసీ తన ప్రత్యేకత చాటుకునేది. హైదరాబాద్ పరిసర ప్రాంతాలనుంచి నల్గొండ దాకా మూసీ ప్రవాహం సాగేది. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన మూసీ ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. ప్రభుత్వాలు మారుతున్నాయి. పాలకులు మారుతున్నారు..మూసీకి ఇవి చేస్తాం..అవి చేస్తాం..అని ఊదరగొట్టడమే తప్ప ప్రక్షాళనకు ఇన్ని కోట్లు, అన్ని కోట్లు అంటూ కాలయాపన చేయడం తప్ప ఇంతవరకూ మూసీ నదిపై ఆ ప్రయత్నాలేమీ సాగడం లేదు. దాదాపు 267 కిలోమీటర్లు ప్రవహించి కృష్ణానదిలో కలిసే మూసీ నది..కాలుష్య కారకాలు, పరిశ్రమల వ్యర్థాలతో నిండుకుని విషవాయువులు వెదజల్లుతోంది. మూసీ పరివాహక పంటలు సైతం దాని ప్రభావంతో విషతుల్యమవుతున్నాయని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. మూసీకి ఆనుకుని దాదాపు పన్నెండు వేల పరిశ్రమలు ఉన్నాయి. కొన్ని పరిశ్రమలు వదిలే రసాయనాలు, వ్యర్థాలు మూసీని మురికికూపంగా మార్చేశాయి. ఇక హైదరాబాద్ కాలనీల మధ్య నుంచే ప్రవహించే నాలాలు షుమారు 50కి పైగా ఉన్నాయి. నాలాలనుంచి వెలువడే చెత్తాచెదారం అంతా చివరకు కలిసేది మూసీ నదిలోనే. ఇక మూసీ నది ప్రక్షాళన కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటుచేసింది. మూసీ నదిని ప్రక్షాళన చేసేందుకు అయ్యే వ్యయాన్ని ఈ సంస్థ అంచనా వేసి అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వానికి నివేదికలు పంపింది. నివేదికల ఆధారంగా విడుదల చేసిన నిధులు దుర్వినియోగం అయ్యాయని అప్పట్లో ప్రతిపక్షాలు గోలపెట్టాయి. ఐదేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ నది బ్యూటిఫికేషన్ పనులకు శ్రీకారం చుట్టింది. మూసీ పరివాహక ప్రదేశాలలో అక్రమ నిర్మాణాలు, పిచ్చి మొక్కలు తొలగించి వాటి స్థానంలో సుందరమైన పార్కులు, బోటింగ్ ట్రిప్ లు ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆకర్షణీయ కేంద్రంగా మార్చాలని భావించి అప్పట్లో ఈ బ్యూటిఫికేషన్ పనుల కోసం కేసీఆర్ సర్కార్ దాదాపు రూ.4000 కోట్ల వరకూ నిధులు విడుదల చేస్తామని ఊదరగొట్టారు. అవన్నీ ప్రకటనల వరకే తప్ప నిధులు మాత్రం విడుదల చేయలేదు. కేవలం నాలుగు వందల కోట్లను మాత్రమే విడుదల చేసి చేతులు దులిపేసుకుంది. చాలీచాలని నిధులతో పూర్తి స్థాయి బ్యూటిఫికేషన్ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కూడా అధికారంలోకి రాగానే మూసీపై నెలరోజులకొకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని..మూసీ ప్రక్షాళనకు దాదాపు లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టాలని భావించారు. ఓ పక్కన రైతు రుణ మాఫీ, సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర సర్కారుకు తలకుమించిన భారంగా తయారయింది. ఇంత భారీ ఖర్చు పెట్టి మూసీని ప్రక్షాళన చేసినా ..హైదరాబాద్ నగరం గుండా ప్రవహించే నాలా నీరు కలిసేది మూసీ లోనే. మూసీ ప్రక్షాళన కన్నా ముందుగా నాలాని తరలించాలి. మళ్లీ నాలా ను తరలిస్తే కొన్ని వేల కోట్లు..అలాగే రసాయన, ఫార్మా పరిశ్రమ లన్నీ కూడా తరలించాల్సి వస్తుంది. ఇవన్నీ ప్రభుత్వానికి తలకు మించిన భారమే. దీనిపై ఎంత ఖర్చుపెట్టినా వృథాయే అని కొందరు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. కేసీఆర్ కూడా ఇన్ని లొసుగులున్నాయనే మూసీ ప్రక్షాళన అంశాన్ని లైట్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా మూసీ ప్రక్షాళన అంశాన్ని పక్కకు పెట్టాలని భావిస్తోంది. మూసీ ప్రక్షాళన అంశం మరుగున పడే అవకాశమే ఎక్కువగా కనిపిస్తోంది.

నిధులు కేటాయించండి

హైదరాబాద్ లోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర మంత్రికి తెలిపారు. జాతీయ నదీ పరిరక్షణ ప్రణాళిక కింద మూసీలో మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు, గోదావరి నది జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపే పనులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు సీఎం రేవంత్ రెడ్డి. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు ఉండవని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు.

# వరదలతో అతలాకుతలం

నిజామాబాద్: మంచిర్యాల జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాల్లోనీ పలు గ్రామాలకు లోలెవల్ వంతెనలు నీట మునిగి పలు చోట్ల తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోయి రాకపోకలు స్తంభించాయి. చెన్నూర్ మండలంలో భారీ వర్షాలకు అక్కేపల్లి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో అక్కేపల్లి, శివలింగాపూర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించిన పరిస్థితి నెలకొంది.

ప్రధాన రహదారి కావడంతో ప్రతీ యేటా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రతీ యేటా వర్షా కాలంలో వాగు ఉప్పొంగడం జనం ఇబ్బంది పడటం కామన్ అయిపోయింది. వాగుపై వంతెన నిర్మించాలని ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామం వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతు వాగు లో లెవల్ వంతెన కొట్టుకుపోయింది. దీంతో సుమారు ఆరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తాజాగా.. శనివారం లోతు వాగు వంతెన దాటే క్రమంలో ఓ ద్విచక్రవాహనదారుడు అదుపు తప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న స్థానికులు ఆయనని రక్షించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్, రామగుండం సిపి శ్రీనివాస్ సూచించారు. అధికారులు సైతం అప్రమత్తంగా ఉండి అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు అందించేలా సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలోని వర్షాభావ ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యవసరం తప్ప ఎవరూ బయటికి రావద్దని, వాగులు ఉప్పొంగి ప్రవహించే రహదారులగుండా ఎవరు వెళ్లే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. మరో రెండు రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురవనున్నాయి. కొన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాలు కురిసే చోట, అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుంచి బయటకు రావొద్దని.. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల్ని హెచ్చరించారు.

# ప్లీజ్ తాతయ్య మాకు రోడ్లు వేయరా...

హైదరాబాద్, వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలుగా ఉన్న రోడ్లు కాస్తా బురద మయమై, వర్షపు నీటితో గుంతలమయంగా మారాయి. అధ్వానంగా మారిన రోడ్లను చూసి ఇద్దరు బాలురు ఓ వీడియోను విడుదల చేశారు. విశ్వజిత్ అనే 8 సంవత్సరాలు బాలుడితో పాటు మరో పిల్లాడు ఈ వీడియోలో ముఖ్యమంత్రిని రోడ్ల బాగు కోసం అభ్యర్థించారు. మేడ్చల్ జవహర్ నగర్ లోని 28వ డివిజన్ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోని రోడ్లన్నీ బురద మయంతో ఉన్నాయని.. తద్వారా వచ్చే పోయే వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారని బాలురు వివరించారు. రోడ్లపై నడిచే పాదాచారులు కూడా ఇబ్బంది పడుతున్నారని.. ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరు పట్టించుకోవట్లేదని అన్నారు. ఈ బురదతో ఉన్న రోడ్ల వల్ల కాలనీలో ఉన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పటికీ, ప్రస్తుతం మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి అప్పుడు అధికారంలో ఉన్నా కూడా రోడ్లు వేయలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఓట్లేసి గెలిపిస్తే పనులు చేస్తారని, తమ తల్లిదండ్రులకు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని చెప్పానంటూ బాలుడు వీడియోలో చెప్పాడు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. కాబట్టి, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని కోరుతున్నామని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ.. ప్లీజ్ తాతయ్య మా కాలనీకి సీసీ రోడ్లు వేయండి.. ప్లీజ్ ప్లీజ్ అంటూ ఈ బుడ్డోడు చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్రంలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ బుడ్డోళ్ల మాటలు విని మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఏమైనా స్పందన వస్తుందా..? అనే దానిపై స్థానికులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ కాలనీల్లో రోడ్లు వేయాలని వారు ఆశిస్తున్నారు.

# రేవంత్ కు ఆర్థిక సవాళ్లు...

హైదరాబాద్, న్నికల హామీని నిలబెట్టుకునే ప్రయత్నంలో? కొన్ని పథకాలను వాయిదా వేసిన ప్రభుత్వం. ఆగస్టు 15 తర్వాత ఆ పథకాలను ఎలా ముందుకు తీసుకువెళుతుందన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. రైతు రుణమాఫీతోపాటు ఆరు గ్యారెంటీ పథకాలకు నిధుల సమీకరణే రేవంత్ సర్కార్‌కు కత్తిమీద సాములా తయారైందా? ఆగస్టు 15 తర్వాత ఏం చేస్తుంది?రుణామాఫీ చేసి తీరతా? అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి తన మాట నిలబెట్టుకుంటున్నారు. తొలి దశలో లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న దాదాపు 11 లక్షల మంది రైతులకు రుణ విముక్తి చేశారు. ఇందుకోసం సుమారు 6 వేల కోట్ల రూపాయలు వెచ్చించారు. ఈ మొత్తం సమీకరించేందుకు తాత్కాలికంగా రైతు భరోసా సాయాన్ని వాయిదా వేసింది సర్కారు. ఏదో విధంగా రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పావులు కదుపుతున్న సర్కారు? రుణ మాఫీతో అన్నదాతల్లో ఆశలు నింపింది. ఇక మిగిలిన 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు మరో 25 వేల కోట్ల రూపాయలు సమీకరించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తోంది ప్రభుత్వం. ఏకకాలంలో 31 లక్షల మందికి రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం? నెల రోజుల ముందుగా ఈ ప్రక్రియను ప్రారంభించడంతో హర్షం వ్యక్తమవుతోంది. రుణమాఫీ కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వం? అవేవీ కొలిక్కి రాకపోయినా అందుబాటులో ఉన్న నిధులతో తొలి విడతలో 11 లక్షల మందికి లబ్ధి చేకూర్చి ప్రతిపక్షాల విమర్శలకు చెక్ చెప్పింది. ఐతే ఇప్పుడు మిగిలిన రైతుల విషయంలో ప్రభుత్వం ఏం చేస్తుందనేది ఆసక్తి రేపుతోంది. రైతు రుణమాఫీ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు రకరకాల మార్గాలను అన్వేషించింది. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములను విక్రయించడంతోపాటు ఈఎంఐ పద్ధతిలో రుణాలు తీసుకోవడం, బకాయిలను వసూలు చేయడం, కేంద్రం నుంచి అదనపు నిధులు సేకరించడం వంటి రకరకరాల ప్రయత్నాలు చేస్తోంది. ఇవేవీ కొలిక్కిరాకపోయినా, రైతు భరోసా కోసం ఉంచిన నిధులతో తొలివిడత రుణమాఫీని చేసి ఎన్నికల హామీని నెరవేర్చుకుంది. ఐతే ఇప్పుడు కేంద్రం నిధులు, అదనపు రుణాలు వస్తే కాని మిగిలిన రైతులకు రుణమాఫీ చేసే పరిస్థితులు కనిపించడం లేదు. కానీ, ప్రభుత్వం మిగిలిన రైతులకు రుణమాఫీ చేసేలా అవసరమైన ప్రత్యామ్నాయాలు సిద్ధం చేసిందనే అంటున్నారు. వచ్చే నెల తొలి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లనున్నందున ఆలోగానే మొత్తం రైతు రుణమాఫీ పూర్తి చేయాలని భావిస్తున్నారు. కాకపోతే.. మిగిలిన పథకాలకు నిధులు సర్దుబాటు చేయడమే ప్రభుత్వానికి ఇప్పుడు సవాల్‌గా మారింది. 7నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ? ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలపై హామీలిచ్చింది. ఇందులో రెండు పథకాలు ఇప్పటికే అమలు అవుతున్నాయి. రైతు రుణమాఫీ కూడా అమలులోకి వచ్చింది. ఇక మిగిలిన గ్యారెంటీలతోపాటు ఇతర ఎన్నికల హామీలు, ఇప్పటికే అమలు అవుతున్న పథకాలకు నిధులు ఎలా సమీకరిస్తారనేదే ఎవరికీ అంతుచిక్కడం లేదు. కానీ, ప్రభుత్వం దశలవారీగా అన్ని పథకాలను అమలు చేస్తామనే చెబుతోంది. ఇదే సమయంలో ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి కూడా ఎక్కువైంది. తొలి ఆరు నెలలు కొత్త ప్రభుత్వానికి అవకాశమివ్వాలని ప్రతిపక్షాలు వేచిచూశాయి. ఇప్పుడు ఆ హనీమూన్ పీరియడ్ ముగిసినందున ప్రభుత్వంపై పోరాటాలు ప్రారంభించాయి. దీంతో ముమ్మందు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలా అడుగులు వేస్తుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. రుణమాఫీ చేయడం ద్వారా మాట నిలబెట్టుకున్నట్లు చెబుతున్న ప్రభుత్వం? ముమ్మందు రాష్ట్ర అర్థిక పరిస్థితులతోపాటు ప్రతిపక్షాలతోనూ యుద్ధం చేయాల్సి వుంటుంది. ఈ పరిస్థితులను ఎలా అధిగమిస్తుంది.. ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఎలా అడుగులు వేస్తుంది? ప్రతికూలతను అనుకూలంగా మార్చుకోడానికి ఎలాంటి ఎత్తుగడలను అమలు చేయనుందనేదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఏదైనా రైతు రుణమాఫీకి ఆగస్టు 15ను డెడ్‌లైన్‌గా పెట్టుకున్న సీఎం.. ఆ విషయంలో సక్సెస్ అయ్యారు. ఇప్పుడు వాట్ నెక్ట్స్ అనే ఆసక్తికర చర్చకు కేంద్ర బిందువు అయ్యారు.

# నకిలీ డాక్టర్ గుట్టు రట్టు

సత్తుపల్లి: ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్రంలో ఓ నకిలీ వైద్యుడు కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిని నడుపుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన ఏకే ప్రసాద్ అనే డిఫార్మసీ చేసిన వ్యక్తి వైద్యంలో ఎలాంటి అనుభవం లేని ప్రసాద్ మర్లపాడు సెంటర్లో పదికి పైగా పడకలు ఏర్పాటు చేసి ఓ ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. మెడికల్ షాప్ తో ప్రారంభమైన తన వ్యాపారం అంచెలంచెలుగా పెరుగుతూ ఒక కార్పొరేట్ స్థాయిలో పదికి పైగా పడకలు ఏర్పాటుచేసి తానే స్వయంగా వైద్యం చేయడం ప్రారంభించాడు. ఈ నకిలీ వైద్యుడు వద్ద వైద్యం చేయించుకునేందుకు అటు ఆంధ్ర గ్రామాల నుంచి ఇటు తెలంగాణ గ్రామాల నుంచి కుప్పలు కుప్పలుగా రోగులు వస్తుంటారు. నకిలీ ఆసుపత్రికి కూతవేటు దూరంలోనే వేంసూరు ప్రభుత్వాసుపత్రి ఉంటుంది. ఈ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ గా, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సీతారాం... నకిలీ ఆసుపత్రి నడుపుతున్నా ఈ నకిలీ వైద్యుడు పై ఏనాడు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రి పై అధికారులు డులు నిర్వహించారు. వేంసూరు మండలం లోని మర్లపాడు గ్రామం లో ఆనాధికారకంగా 10కి పైగా పడకల ఆసుపత్రి నిర్వహిస్తున్న నకిలీ వైద్యుడు కు నోటీసులు ఇచ్చారు. మెడికల్ స్టోర్ పేరుతో డాక్టరు లేకుండానే రోగులకు వైద్యం చేస్తుండగా డిప్యూటీ డీఎంహెచ్వో దాడులు చేసి నోటీసులు ఇవ్వడం జరిగింది. డిఎం అండ్ హెచ్ ఓ నకిలీ ఆసుపత్రిని సందర్శించిన సమయం లో బెడ్లు అయి రోగులకు కిటికీలకు సెలైన్ బాటిల్స్ కట్టి వేలాడదీస్తూ రోగులకు ఎక్కించడం అక్కడ పరిస్థితిని చూపిస్తుంది. ఇదే నకిలీ వైద్యుడు గతంలో కూడా డెంగ్యూ లాంటి వ్యాధులకు వైద్యం చేసిన దాఖలాలు వచ్చినప్పటికీ కూడా క్షమించాను అంటూ మాట్లాడటం కొసమెరుపు. ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో వైద్యం చెయ్యకూడదని, అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య అధికారులు తెలిపారు. ఆర్ఎంపి వైద్యం పేరుతో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్వహించడం ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినట్లు అవుతుందని అధికారులు అంటున్నారు. ఇట్టి విషయం పై ఆసుపత్రి నిర్వహిస్తున్న ఎకే ప్రసాద్ ను వివరణ కోరగా తాను 10 ఏళ్ల నుంచి వైద్యం చేస్తున్నాను, తన తండ్రి ఆర్ఎంపి వైద్యుడు గా పని చెయ్యడంతో తాను కూడా అదే వృత్తి కొనసాగిస్తున్నానని, కేవలం డి ఫార్మసీ చదివి మెడికల్ షాపుతో పాటు బెడ్లు వేసి వైద్యం చేస్తున్నానని స్వయంగా అంగీకరించాడు.

# ఆరేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నం

రాజేంద్రనగర్: శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణంచోటుచేసుకుంది. శంషాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సిద్దాంతి వద్ద ఆరేళ్ల బాలికపై అత్యాచాయత్నం జరిగింది. బాలిక కుటుంబం వుంటున్న బిల్డింగ్ కింది పోర్షన్లో అద్దేకుంటున్న అంజనేయులు ఈ ఘాతుకానికి ఒడికట్టాడు. దేవరకద్ర మండలానికి చెందిన ఆంజనేయులు అతని కుటుంబంతో సిద్ధాంతిలో ఓ ఇంట్లో కింది పోర్షన్లో అద్దెకు ఉంటున్నాడు. సాయంత్రం స్నేహితులతో మద్యం తాగి ఇంటికివచ్చాడు. ఇతని భార్య ఓ పాస్ట్ ఫూడ్ లో పనిచెస్తుంది. సుమారు రాత్రి 8 గంటల సమయంలోఅమ్మవారి తొట్టెలు ఊరేగింపును చూసేందుకు బాధితురాలు రోడ్డుపైకి వచ్చింది. అమ్మాయిని ఆంజనేయులు తన రూంలోకి తీసుకేళ్ళి అఘాయిత్యానికి ప్రయత్నించాడు. అమ్మయి అరుపులు విన్న కుటుంబ సభ్యులు, స్థానికులు నిందితుడిని చితక బాది పోలీసులకు అప్పగించారు. అమ్మాయిని వైద్య పరీక్షల నిమిత్తం నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు ఆంజనేయులుతో మద్యం తాగిన మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఓబిసి డిక్లరేషన్ ప్రకటించాలని తాసిల్దార్ కు వినతి

పెద్దపల్లి: బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని అన్నారని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, పెద్దపల్లి జిల్లా ఓబిసి మోర్చ ఇన్చార్జి రంగుల శంకర్ నేత అన్నారు. రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు మరియు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ మరియు బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా పెద్దపల్లి మండల తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఓబిసి మోర్చ ఇన్చార్జి రంగుల శంకర్ నేత, బిజెపి జిల్ల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారని అన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన వంద రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల, కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి, ఏడాదికి 20 వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదన్నారు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయా రన్నారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారన్నారు. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి వంద కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుందన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు తీసుకోలేదన్నారు. కామారెడ్డిలో ప్రకటించిన విధంగా ఓబిసి డిక్లరేషన్ ప్రక్రియ ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో ప్రారంభించక పోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపడుతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోల్సానీ సంపత్ రావు, కౌన్సిలర్ రాజమహంత కృష్ణ, జీవన్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రమేష్, సోడా బాబు, గాండ్ల రాజేశం, కుక్క వంశీ, పిట్ట వినయ్, గాదాసి సతీష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 4 రాష్ట్రాల్లో వైరస్.....

న్యూఢిల్లీ, నిఫా, జికా, చాందీపురా ప్రాణాంతక వైరస్‌లు భారత్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు ఉత్తర భారతదేశంలో గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు చాందీపురా వైరస్‌తో సతమతమవుతుంటే, మహారాష్ట్రలో జికా వైరస్ విజృంభిస్తోంది. వీటికి తోడు కేరళలో నిఫా వైరస్ జోరు పెంచింది. మొత్తానికి 3 ప్రాణాంతక వైరస్‌లు 4 రాష్ట్రాలను వణికిస్తున్నాయి. తాగాగా గుజరాత్‌లో 50మంది చాందీపురా వైరస్ బారిన పడితే..వారిలో 16 మంది మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. గుజరాత్‌లో రోజు రోజుకూ చాందీపురా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. దాని పొరుగున ఉన్న మహారాష్ట్ర 2021 నుంచి అత్యధిక సంఖ్యలో జికా వైరస్ కేసులతో పోరాడుతోంది. మరోవైపు కేరళ రాష్ట్రంలో మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు నిఫా వైరస్ సోకి మరణించడంతో కేరళ ప్రభుత్వం వైరస్ నివారణ చర్యలను వేగవంతం చేస్తోంది. ఇది అంటువ్యాధి కావడంతో వైరస్ విస్తరించకుండా కేరళ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. మహారాష్ట్రలో 2021 నుండి జికా వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజాగా జూలై 19 నాటికి అత్యధికంగా 38 జికా ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. పూణే జిల్లాలో 28 కేసులు నమోదవ్వగా.. కేరళలో కూడా పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఇటు కర్ణాటకలో జికా వైరస్ కారణంగా మరణం సంభవించింది. గర్భిణీ స్త్రీలు మరియు వారికి పుట్టబోయే పిల్లలకు తీవ్రమైన ప్రమాదాలకు ప్రసిద్ధి చెందిన జికా వైరస్ కేరళ, కర్ణాటకలో మొదట బయటపడింది,కనుగొనబడింది. ఈ వైరస్‌ల యొక్క వేగవంతమైన వ్యాప్తి భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. జికా వైరస్ ప్రధానంగా దోమ కాటు ద్వారా, అలాగే రక్తమార్పిడి, లైంగిక సంపర్కం, తల్లి పాలివ్వడం ద్వారా వ్యాపిస్తుంది, ఈ వైరస్ దేశవ్యాప్తంగా ఆందోళనను రేకెత్తిస్తోంది.నిఫా వైరస్ సోకి మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు మృతి చెందడంతో కేరళలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపా వైరస్ (ఔతిఎ)ని జూనోటిక్ వైరస్ అని వర్ణించింది, అంటే ఇది జంతువుల నుండి మనుషులకు సంక్రమిస్తుంది. ఇది కలుషితమైన ఆహారం లేదా ప్రత్యక్షంగా వ్యక్తి-నుంచి-వ్యక్తి పరిచయం ద్వారా కూడా వ్యాపిస్తుంది. పండ్ల గబ్బిలాలు వైరస్ యొక్క సాధారణ వాహకాలు, గబ్బిలాల లాలాజలం లేదా మూత్రం ద్వారా కలుషితమైన పండ్లను తినడం ద్వారా మానవులకు నిఫా వైరస్ సోకుతుంది. ప్రస్తుతం కేరళ ప్రభుత్వ నివేదిక ప్రకారం మరణించిన బాలుడి ప్రాథమిక సంప్రదింపు జాబితాలో 350 మంది ఉన్నారు, 100 మంది హై-రిస్క్‌గా వర్గీకరించబడ్డారు. అదనంగా, పశుసంవర్ధక శాఖ వైరస్ కోసం పందులతో సహా జంతువులను పరీక్షిస్తోంది. మలప్పురానికి చెందిన 68 ఏళ్ల వ్యక్తి, నిఫా వైరస్ లాంటి లక్షణాలతో మరణించిన బాలుడితో సంబంధం లేని పరిస్థితిలో కోజికోడ్ మెడికల్ కాలేజీలో చేరాడు.మహారాష్ట్రలోని ఓ గ్రామం పేరుతో చాందీపురా వైరస్‌కి ఆపేరు వచ్చింది. 1965లో ఈ వైరస్ బయటపడింది. ఈ వైరస్‌కి రాబిస్‌కు కారణమయ్యే వైరస్‌లతో దగ్గరి సంబంధం ఉంది. చాందీపురా వైరస్ ప్రభావం ప్రచారంపై ప్రజలకు అవగాహన చాలా తక్కువగా ఉంది. ఇది తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుంది, ముఖ్యంగా పిల్లలకు అధిక జ్వరం, మూర్ఛలు, అతిసారం, వాంతులు అకస్మాత్తుగా ప్రారంభమవుతాయి. తీవ్రమైన సందర్భాల్లో చాందీపురా వైరస్ సంక్రమణ కోమాతో పాటు మరణానికి దారితీస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం, ఎన్సెఫాలిటిస్, మెదడు వాపు సోకిన వారిలో మరణానికి ఈ వైరస్ ప్రధాన కారణంగా తెలుస్తోంది. గుజరాత్ ప్రస్తుతం చాందీపురా వైరస్ వ్యాప్తిని ఎదుర్కొంటోంది. వైరస్ సోకిన సాండ్‌ఫ్లైస్ లేదా డ్రైన్‌ఫ్లైస్ నుంచి కాటు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా చాందీపురా 50 కేసులు నమోదైతే వారిలో 16 మంది మరణించారు. వైరస్‌ని ఎదుర్కోవడానికి అక్కడి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రభావిత జిల్లాల్లో మలాథియాన్ పౌడర్‌ను పిచికారీ చేస్తున్నారు. జ్వరసంబంధమైన కేసులకు ఇంటెన్సివ్ చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నర్సులతో పాటు ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు వంటి అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం, చందీపురా వైరస్‌కు నిర్దిష్ట యాంటీవైరల్ చికిత్స లేదు, కాబట్టి రోగలక్షణ నిర్వహణపై దృష్టి సారించడంతో పాటు సంక్లిష్టతలను నివారించడంలో సహాయక సంరక్షణ అవసరం.హైదరాబాద్‌లో నార్వాక్ వైరస్ విజృంభిస్తోంది. గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి నార్వాక్ బాధితులు క్యూ కడుతున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే? ఆస్పత్రిలో చేర్పించి వైద్యులు. చికిత్స అందిస్తున్నారు. మరీ ముఖ్యంగా చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, కలుషిత ఆహారం, కలుషిత నీళ్లు తీసుకోవడం వల్ల ఈ వైరస్ ప్రబలుతుందని వైద్యులు అంటున్నారు . తీవ్రమైన డీహైడ్రేషన్, నిస్సత్తువ, ఏం తినలేని పరిస్థితి ఉంటే మాత్రమే ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని చెబుతున్నారు.

# నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

**- వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి: వనమహోత్సవం కార్యక్రమం కింద మన జిల్లాలో వివిధ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో రోడ్డు పక్కన అవకాశం ఉన్న చోట మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద గతంలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్, అటవీ ప్రాంతాలలో నాటిన మొక్కలను పరిశీలించి, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, కాల్వలు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రెగ్యులర్‌గా ఫాగ్గింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫీవర్ సర్వే నిర్వహించి తీరని వ్యాధి లక్షణాలు గల వారిని ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె రవీందర్, వైద్య అధికారులు ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మిత సబర్వాల్‌ను అనర్హురాలిగా ప్రకటించాలి

**- ఆర్‌పీడబ్ల్యూడీ కమిషనర్‌కు ఎన్‌పీఆర్‌డీ వినతి**



హైదరాబాద్: వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్‌ను అనర్హురాలిగా ప్రకటించాలనీ, తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్‌లోని 2016 ఆర్‌పీడబ్ల్యూడీ కమిషనర్ బి శైలజకు వినతి పత్రంసమర్పించింది. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య మాట్లాడుతూ సీనియర్ ఐఏఎస్‌అధికారి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్ లో పోస్ట్ పెట్టారని తెలిపారు. ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం, 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టంలో పేర్కొన్న సమానత్వం, వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైందని పేర్కొన్నారు . వికలాంగులను కించపరిచే ఉద్దేశంతో బహిరంగంగా ఉద్దేశపూర్వకంగా అవమానించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు . వికలాంగులను అగౌరవపరిచెందుకు ప్రయత్నం చేసినందున ఆమెపై చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం సెక్షన్ 34 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ప్రత్యేకంగా వైకాల్యాన్ని బట్టి రిజర్వ్ పోస్టులు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టంగా ఉన్న విషయం ఆమెకు తెలియదా అని ప్రశ్నించారు.

# ప్రజలకు మరింత చేరువగా..

**- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు**

**- కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్లలో సమాచారం**

**- క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఆవిష్కరణ**



సిటీ: కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రజలకు మరింత చేరువకావడం కోసం సోషల్ మీడియా అకౌంట్లు ఎంతో దోహదం చేస్తాయని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. సామాజిక మాధ్యమాలు ప్రజలకు మెరుగైన సత్వర సేవలు అందించేందుకు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ సామాజిక మాధ్యమాల అకౌంట్ల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు, వాటిని అందరికీ చేరువ చేసేందుకు క్యూఆర్ కోడ్ పోస్టర్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేరేడ్‌మెట్‌లోని రాచకొండ సీపీ కార్యాలయంలో మంగళవారం సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా.. రాచకొండ పోలీస్ 'ఫేస్‌బుక్' 'ఎక్స్' 'ఇన్‌స్టాగ్రామ్' వంటి సామాజిక మాధ్యమాల అకౌంట్లు, యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణలో, రిసెప్షన్‌లో రాచకొండ పోలీస్ 'క్యూఆర్ కోడ్' కలిగిన పోస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు ఈ క్యూఆర్ కోడ్‌ను వారి మొబైల్ ఫోన్లతో స్కాన్ చేయడం ద్వారా సంబంధిత రాచకొండ కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్లకు సులభంగా చేరుకుని సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చని, ఫాలో కావచ్చని తెలిపారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం, భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర సందర్భాల్లో విపత్తు నిర్వహణ సమాచారం అందిస్తామని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో రాచకొండ కమిషనరేట్ వాట్సాప్ కంట్రోల్ నెంబర్ 8712662111 ద్వారా కూడా బాధితులు ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ సమావేశం లో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, ఎస్బీ డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఉషా విశ్వనాథ్, ఐటీసెల్ ఏసీపీ నరేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, గట్టు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల అవకతవకలు సరిచేయాలి

**- వైద్యారోగ్య కమిషనర్‌కు టీయూఎంహెచ్ ఇయూ వినతి**



హైదరాబాద్: సాధారణ బదిలీల సందర్భంగా జరిగిన అవకతవకలు, గందరగోళ పరిస్థితులను సరి చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్‌ఇయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ ఫసియొద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదా నాయక్, ఉపాధ్యక్షులు కె.బలరామ్, హరిశంకర్, భువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, టిహబ్ నాయకులు ఆదిత్య మంగళవారం హైదరాబాద్‌లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బదిలీలు జరగని క్యాడర్లను వెంటనే బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు, ఎంపీహెచ్‌ఎస్ మేల్ సీనియార్టీ లిస్టులు ప్రకటించి వెంటనే కౌన్సిలింగ్ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీహెచ్‌ఇఓ, పీహెచ్‌ఎం, సీనియర్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్ తదిత క్యాడర్లలో పని చేస్తున్న వారు బదిలీ కాకుండా రీటెయిన్ తీసుకోవంతో సాధారణ ఉద్యోగులకు అన్యాయం జరిగిందనీ, దీన్ని విచారించి సరి చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీహెచ్‌ఏ ఫిమేల్ బదిలీల సందర్భంగా హైదరాబాద్ లో ఉన్న అందరినీ వేరే జిల్లాల్లకు పంపడంతో సేవలకు ఆటంకం ఏర్పడినందున వారిని వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఫోకల్ నుంచి ఫోకల్, నాన్ ఫోకల్ నుంచి నాన్ ఫోకల్‌కు చేసిన బదిలీలను కూడా సరిచేయాలని కోరారు.హైదరాబాద్ తెలంగాణ డయాగ్నస్టిక్ టిహబ్‌లో పని చేస్తున్న 24 మంది ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను తొలగించవద్దని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యుల రైజేషన్‌తో పాటు 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రస్తావించారు.

# శాంతించినా..ప్రమాదకరంగానే..

**- వేగంగా పెరిగి నెమ్మదిగా తగ్గుతున్న గోదావరి**

**- 52 నుంచి 50 అడుగులకు చేరిక**

**- కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక**




భద్రాచలం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలంలోని గోదావరికి వరదనీరు పోటెత్తుతుండటంతో నీటిమట్టం 52 అడుగులకు చేరింది. తుది హెచ్చరికకు ఒక అడుగు దూరంలో నిలిచిన గోదావరి.. ఇప్పుడు కొంత శాంతించి నెమ్మదిగా తగ్గుతూ మంగళవారం రాత్రి 7 గంటలకు 50 అడుగులకు చేరుకొని రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిలో ప్రవహిస్తోంది. అయితే కొంతమేర వరద ప్రవాహం తగ్గినా మళ్లీ పెరిగే అవకాశం ఉందని జన వనరులశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, ఎగువనున్న ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచే కాక, కిన్నెరసాని, తాలిపేరు ఉపనదుల ప్రవాహమూ తోడై గోదావరికి వరదనీరు అధికంగా చేరుతోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం డివిజన్ ప్రజలు భయం గుప్పెట్లోనే గడుపుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం వరకు ఉగ్రరూపంలో ఉన్న గోదావరి ప్రవాహ ప్రభావంతో భద్రాచలం నుండి కూనవరం, వీఆర్ పురం, చింతూరు మండలాలకు వెళ్లే జాతీయ రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. ఇటు కుక్కునూరు, వేలేరుపాడుకు వెళ్లే బూర్గంపాడు రహదారిపై సైతం గోదావరి ప్రవహిస్తుండటంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. మరోపక్క భద్రాచలం నుంచి చర్ల, వెంకటాపురం, వాజేడు వెళ్లే జాతీయ రహదారి సైతం తూరుబాక గ్రామం వద్ద ముంపునకు గురికాగా ఈ రహదారిలోనూ రాకపోకలు నిలిపేశారు. భద్రాచలం పట్టణానికి మూడు వైపుల నుంచి ముంచుకొచ్చిన ముంపుతో పట్టణ ప్రజలు ఆందోళనకు గురికాగా అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. విలీన మండలాల్లో వీడని వరద కష్టాలు పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో విలీన మండలాలైన కూనవరం, వీఆర్ పురం, చింతూరు మండలాల్లో అనేక గ్రామాలు ముంపునకు గురికాగా అధికారులు వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన ట్రాక్టర్లలో సామాన్లను తరలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో కూనవరం పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్ సైతం ముంపునకు గురికాగా అవసరమైన ఫైళ్లు, కంప్యూటర్లు ఇతర ప్రాంతాలకు తరలించారు. చింతూరు మండలంలో సైతం అనేక ఏజెన్సీ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా ఆదివాసీ ప్రజలు కొండలు, గుట్టలు ఎక్కి తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని తలదాచుకుంటున్నారు. ఇప్పటికే వీఆర్ పురం మండలంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు పలు గ్రామాల ప్రజలను తరలించి వారికి కావలసిన భోజన వసతిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎట్టపాక మండలంతో సహా అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా సీపీఐ(ఎం) బృందం పర్యటించి వరద బాధితులకు భరోసా కల్పిస్తూ పునరావాస కేంద్రాలకు తరలించింది. భద్రాచలం వద్ద గోదావరి క్రమక్రమంగా తగ్గుతున్నప్పటికీ ముంపు మండలాల్లో మాత్రం పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం మరో నాలుగు రోజులపాటు విలీన మండలాలు ముంపులోనే ఉండే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు.

# 'ఉపాధి'కి గతేడాది కేటాయించిన నిధులే

**- ఈ యేడు నయాపైసా పెంపులేదు**

**- మూడేండ్ల కిందటి పెంపు కన్నా తక్కువ**

**- అర్బన్ ఉపాధి ప్రస్తావనే లేదు : ఏఐఎడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్**



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీకి గతేడాది కేటాయించిన నిధులనే కేటాయించారని, ఈ యేడు నయాపైసా పెంపు లేదని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఈ కేటాయింపులు మూడేండ్ల కిందటి పెంపు కన్నా తక్కువని తెలిపారు. కేంద్ర బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్లు, మతోన్మాదులు, పెత్తందారులకు దోచిపెట్టే బడ్జెట్ అని ఆయన విమర్శించారు. గ్రామీణ ఉపాధి పేదల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారిని కాపాడేందుకు ఏడాదికి రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని మేధావులు చెబుతున్న మాటలు మోడీ చెవికెక్కకపోవటం విచారకరమన్నారు. ఉపాధికి మూడేండ్ల క్రితం రూ. 90 వేల కోట్లు కేటాయించగా, గతేడాది రూ. 86 వేల కోట్లు ఖర్చు చేశారని, ఈసారి కూడా రూ.86 వేల కోట్లే కేటాయించడం ఉపాధిని నిర్వీర్యం చేయడమేనని అన్నారు. మొత్తం కేంద్ర బడ్జెట్ రూ. 44 లక్షల కోట్ల నుంచి రూ. 48 లక్షల కోట్లకు అంటే 10 శాతం పెరిగిందని, ఆ ప్రకారం కేటాయింపులు కూడా 10 శాతం పెరగాల్సి ఉండగా కుదించటం దారుణం అన్నారు.

ఓట్లు గ్రామీణ పేదలవి కావాలని, కేటాయింపులు మాత్రం కార్పొరేట్లకు చేస్తామనే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పేదల గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షల చొప్పున, రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షల చొప్పున మొత్తం ఒక్కొక్క లబ్దిదారునికి రూ.10 లక్షలు చొప్పున కేటాయించాలని కోరుతుంటే, కేటాయింపులు గతం కంటే, మరింత తగ్గించారని అన్నారు. అర్బన్ ఉపాధి హామీ ఊసేలేదని అన్నారు. సామాన్యుల వ్యతిరేక, సంపన్నులకూ అనుకూలమైన ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజానుకూల కేటాయింపుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని, జులై 24, 25 తేదీల్లో నిరసనలకు ఆయన పిలుపునిచ్చారు.

# బడ్జెట్ లో పెరిగేవి... తగ్గేవి ఇవే

న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం 2024–25 కోసం కేంద్ర బడ్జెట్‌ను సమర్పించారు. సామాన్యులకు వివిధ వస్తువుల ధరలను ప్రభావితం చేసే విధానాలను ప్రకటించారు. 2024–25 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వైద్యరంగానికి సంబంధించి 3 రకాల క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీని పూర్తిగా తొలగించింది. ఎక్స్‌రే పరికరాలపై సైతం పన్ను తగ్గించారు.మొబైల్ ఫోన్లు, పరికరాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 15 శాతానికి తగ్గించారు. పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చే చర్యలలో భాగంగా 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించింది. మెరైన్ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం రొయ్యలు, చేపల ఫీడ్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 5శాతానికి తగ్గించారు. బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు పాస్టిక్ దిగుమతులపై బడ్జెట్లో అదనంగా పన్ను పెంచారు. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను తగ్గించారు. పౌర విమానయాన రంగంలో వేగవంతమైన అభివృద్ధి చర్యలలో భాగంగా విమాన టికెట్ల ధరలపై పన్ను తగ్గించారు. ఊు కారణంగా సామాన్యులపై పన్నుల భారం తగ్గిందని మరింత సరళంగా, హేతుబద్ధంగా ఊుని మార్చుతామని నిర్మల సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటించారు. జీఎస్టీ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సీతారామన్ చెప్పారు.మునుపటి సంవత్సరం బడ్జెట్ సెషన్‌లో, టీవీలు, స్మార్ట్‌ఫోన్‌లు, కంప్రెస్డ్ గ్యాస్, రొయ్యల ఫీడ్, వజ్రాలు వంటి వస్తువుల ధరలు తగ్గించబడ్డాయి. అయితే సిగరెట్లు, విమాన ప్రయాణం, వస్త్రాల ఖర్చులు పెరిగాయి.

తాజా బడ్జెట్‌లో చౌక, ఖరీదైన వస్తువుల పూర్తి జాబితా దిగువన ఉంది:

చౌకగా మారిన వస్తువులు:

?మొబైల్ ఫోన్లు, మొబైల్ పీసీడీఏ, మొబైల్ ఛార్జర్లపై విధించే బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 15 శాతానికి తగ్గింపు

?బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకం 6%కి, ప్లాటినంపై 6.4%కి తగ్గింపు

? క్యాన్సర్ రోగుల మందులపై సుంకం ఎత్తివేత

? ఫెర్రో నికిల్, బ్లిస్టర్ కాపర్‌పై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

? చౌకగా లభించనున్న లెదర్ వస్తువులు, సీఫుడ్

? సోలార్ ప్యానెళ్ల తయారీలో ఉపయోగించే మినహాయింపు పొందిన మూలధన వస్తువుల జాబితాను విస్తరించాలని ప్రభుత్వ ప్రతిపాదన

? ఫోన్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన లిథియం–అయాన్ బ్యాటరీలపై పన్ను రేటును కూడా తగ్గింపు

? 25 కీలక ఖనిజాలపై కూడా కస్టమ్స్ సుంకం మినహాయింపు

? రొయ్యల, చేపల మేతపై, బ్రూడ్ స్టాక్స్పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 5 శాతం తగ్గింపు

ఖరీదైన వస్తువులు:

? టెలికాం పరికరాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10% నుండి 15%కి పెంపు

?ప్లాస్టిక్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ 25 శాతం పెంపు

? అమ్మోనియం నైట్రేట్‌పై కస్టమ్స్ డ్యూటీని 10 శాతం పెంపు

? నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్పై 25 శాతం కస్టమ్స్ సుంకం పెంపు

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

సిద్దిపేట: సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మైనర్ డ్రైవింగ్ రోడ్డు నిబంధనల గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరం. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియపరచడం గురించి మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.

ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు. సిపిఆర్ చేసి ఎలా బతికించవచ్చు..ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు యాక్సిడెంట్ జరిగినప్పుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలి ఎవరైనా వ్యక్తులు అపస్మారక స్థితికి పోతే సిపిఆర్ చేసి ఎలా బతికించవచ్చు తదితర అంశాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించి అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం జరిగితే మొదటి గంట గోల్డెన్ ఎవరని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి క్షతగాత్రులను తరలిస్తే బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీడీపీఓ వేధింపులకు హాస్పిటల్ పాలైన అంగన్వాడీ టీచర్

**అంగన్వాడీ పై సీడీపీఓ వేధింపులు**

**చిన్న చిన్న కారణాలకు అధికార దుర్వినియోగం**

**క్షమాపణ లెటర్ రాయించి వేధించిన సీడీపీఓ**

**హాస్పిటల్ పాలైన అంగన్వాడీ**

**నోరు మెదప లేకపోతున్న చిరుద్యోగులు**

భద్రాద్రి: ఇటీవల పోలీస్ స్టేషన్ లో సిబ్బంది మధ్య భేదాభిప్రాయాలు వచ్చి ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ లో వేధింపుల ఘటన కలకలం రేపుతోంది. ఓ అంగన్వాడీ టీచర్ ని సీడీపీఓ దుర్భాషలాడుతూ వేధించడంతో షుగర్ బీపీ ఎక్కువై పడిపోయి ఆ టీచర్ హాస్పిటల్ పాలయ్యింది. ఐసీడీఎస్ లో వేధింపుల ఘటన స్థానికంగా భయాందోళనలు కలిగిస్తోంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఓ అంగన్వాడీ టీచర్ పై సీడీపీఓ వేధింపులతో ఓ అంగన్వాడీ టీచర్ హాస్పిటల్ పాలైన ఘటన బయట పడింది.ఊట్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గా విధులు నిర్వర్తించే కేదారి అనే టీచర్ కు సీడీపీఓ రోజారాణి మధ్య అభిప్రాయ భేధాలతో అక్కడ వంట చేసే ఆయమ్మ ను సీడీపీఓ తొలగించి సమీపంలోని నల్లబాడు డ్యూటీ వేశారు.అదేమని సూపర్ వైజర్ ని అడగ్గా సిడిపిఓ నీ మీద కోపంగా ఉన్నారు మేడంకి సారీ చెప్తే ఆయాని పంపిస్తారట అని అన్నారని, డీపీఓ కి సోరీ అని చెప్పినా సంతృప్తి చెందక క్షమాపణ లెటర్ రాసిమ్మని హుకుం జారీ చేయడంతో తప్పని పరిస్థితుల్లో చేయని తప్పుకు క్షమించమని లెటర్ రాసి ఇచ్చినా కూడా లెటర్ తీసుకోకుండా తిట్టారని బాధితురాలు వాపోతుంది. సీడీపీఓ వేధింపుల కారణంగానే ఇంటికి రాగానే షుగర్, బీపీ ఎక్కువై కళ్ళు తిరిగి పడిపోతే హాస్పిటల్ కి తరలించామని కేదారి భర్త అంటున్నారు. సీడీపీఓ రోజారాణి మానసిక పరిస్థితి సరిగ్గా ఉండదని, వ్యక్తి గతంగా టార్గెట్ చేసి వేధిస్తూ అధికార దర్పం ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందనే ఆరోపణలు ఉండగా ఈ విషయాన్ని కేదారి ఘటన బలపరుస్తుంది.

యస్ ఐ ఆత్మహత్య లాంటి ఘటనలు మళ్ళీ జరగక ముందే ఐసీడీఎస్ ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారనికి విజిబుల్ పోలీసింగ్ కు, అధిక ప్రాధాన్యత ఇవ్వాలి..

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల : కేసుల చెధనకు సాంకేతిక పరిజ్ఞానం సీసీ కెమెరాలు ఉపయోగించాలి. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేరసమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సమస్యలతో స్టేషన్ కు వచ్చే ప్రజల ఫిర్యాదులు స్వీకరించి ఎలాంటి జాప్యం చేయకుండా వాటి పరిష్కారానికి, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.కేసుల దర్యాప్తులో, నేరస్తులను పట్టుకోవటంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సీసీ కెమెరాలను ఉపయోగించి చేధించాలని అధికారులకు సూచించారు. కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని స్టేషన్ అధికారులు ప్రతి రోజు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.డిఎస్పీ స్థాయి, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు తరచు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను సందర్శింస్తూ స్టేషన్ పరిధిలో నమోదు అయ్యే నేరాలపై, తదితర అంశాలపై రివ్యూ చేయాలని ఆదేశించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్ల పట్ల,హిస్టరీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా నిఘా ఉంచి శాంతి భద్రతలకు విఘాతం కలిగిల పోస్ట్ చేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి క్రయ, విక్రయాలు,అక్రమ రవాణాపై నిఘా ఉంచి నిర్మూలిస్తూ, యువత గంజాయి బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

నేరాల చెదనలో సీసీ కెమెరాల పాత్ర ప్రజలకు వ్యాపారస్తులకు తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని,సిరిసిల్ల వేములవాడ పట్టణాల్లో 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే వ్యాపార, వాణిజ్య సంస్థల్లో తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంఫైర్స్మెంట్ యాక్ట్ లో భాగంగా సీసీ కెమెరాలు ఉండాలని,ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తనిఖీ చేసిన సమయంలో సీసీ కెమెరాల లేకున్నా, పని చేయకున్న సంబంధిత యజమాని పై తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంఫైర్స్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సిఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాధుకర్, శ్రీనివాస్, శ్రీలత, ఆర్ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, ఎస్ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి

**వాడవాడలా బ్లీచింగ్ ఆంటీ బయోటిక్స్ స్ప్రే**

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**బుగ్గారం ఎంపీవో అఫ్జల్ మియా పిలుపు**

జగిత్యాల: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బుగ్గారం ఎంపిఓ అఫ్జల్ మియా ప్రజాలకు సూచించారు. బుగ్గారం మండల కేంద్రంలో మంగళవారం ఎంపీవో అఫ్జల్ మియా గ్రామ పంచాయతీ సెక్రెటరీ అక్బర్, గ్రామపంచాయతీ సిబ్బందితో వాడ వాడల తిరుగుతూ అపరిశుభ్రత ఉన్న దగ్గర బ్లీచింగ్ ,ఆంటీబయాటిక్ స్ప్రే చేయించారు.కలుపు మొక్కలు గడ్డి మొక్కలు పెరిగిన దగ్గర పెరగకుండా ఉండేందుకు ఆంటీ లార్వా స్ప్రే చేపించారు.ఈ సందర్భంగా ఆఫ్జల్ మియా మాట్లాడుతూ ప్రజలు వారి ఇంటి ఆవరణలో చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేసుకోవాలని వర్షాకాలంలో ఎక్కువ ఈగలు దోమల వల్ల రకరకాల జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని కావున సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ ,పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏంటో చూపించాలి

**-బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి నాయకులు**



మంథని: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏంటో చూపించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ లు అన్నారు, మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ లు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్, పోడు భూములు, ధరణి, సింగరేణి, మంథని లో డంపింగ్ యార్డ్, ఇంటిగ్రేడ్ మార్కెట్, స్టీపీసీ ఉద్యోగం ల కుంభ కోణం, జెన్ కో, నిరుద్యోగ సమస్య, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లను అమలు తదితర సమస్య పై రాజకీయ తీర్మానం చేసి నాయకులకు భవిష్యత్తు కార్యాచరణ వివరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్ర లో ప్రజల సమస్యల పై బీజేపీ పార్టీ పోరాటం చేస్తుందని,ప్రజలకి పూర్తి స్థాయి లో న్యాయం చేసే పార్టీ గా బీజేపీ కు మంచి గుర్తింపు కార్యకర్తలు తీసుకరావాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ పార్టీ కి మరింత ఆదరణ పెరిగిందని దానికి పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనం అన్నారు, జుట హామీల కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపం 7 నెలలో ప్రజలకు తెలిసిందని, మంత్రి నియోజకవర్గం డాంప్ యార్డ్, లేకపోవడం సిగ్గుచేటన్నారు,మాత శిశు హాస్పిటల్ సురక్షత ప్రాంతంలో నిర్మించలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు, గోటిముక్కుల సురేష్ రెడ్డి,హనుమంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ లు చల్ల నారాయణ రెడ్డి, కందుల సంధ్య రాణి, సీనియర్ రాష్ట్ర నాయకులు అరుముల్ల పోచం,క్యాతం వెంకటరమణ,అదిరెడ్డి, అన్ని నియోజకవర్గం ల కన్వీనర్ లు కో కన్వీనర్ లు, మండల అధ్యక్షులు, ఇంచార్జి లు,పాల్గొన్నారు...

# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.



ఖమ్మం: నగరంలో మయూరి సెంటర్ అమరవీల స్తూపం వద్ద నిరుద్యోగ ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్న పిలుపుమేరకు సమావేశమై ఉద్యమకారులు మాట్లాడారు . గత తెలంగాణ మలిదశ ఉద్యమంలో యావత్ తెలంగాణ వ్యాప్తంగా స్వ రాష్ట్ర సాధన కోసం కళాకారుల పాత్ర మరవలేనిదని అన్నారు . కాలికి గజ్జ కట్టి డప్పు సంకనేసుకుని పిల్ల పాపలను భార్యను వదిలి అనేక పట్టణాలలో పల్లెలలో ఆటపాటల ద్వారా దూం దాం చేసి ప్రజలను చైతన్య పరిచి మేల్కొల్పి తెలంగాణ ఉద్యమం వైపు పరుగులు పెట్టించినటువంటి వారు తెలంగాణ ఉద్యమ కళాకారులు . ముఖ్యంగా ప్రతి సభలలో , రాష్ట రోకల్లో , రైలు రోకల్లో వంట వార్పులో తెలంగాణ మార్చ్ అనే పిలుపులో ముఖ్యపాత్ర పోషించారు . తెలంగాణ ఏర్పడ్డాక కళాకారులను గుర్తించి గత ప్రభుత్వం 550 మందికి సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా ఇచ్చింది . కానీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమానికి ముఖ్యపాత్ర వహించింది ఖమ్మం జిల్లా కళాకారులు . ఇట్టి జిల్లాకు అన్ని జిల్లాల కంటే తీవ్ర అన్యాయం జరిగిందన్నారు . కేవలం కొద్ది మందిని మాత్రమే గుర్తించి ఉద్యోగాలనుచ్చింది . నిజమేనా కళాకారులకు నిరాశ మిగిలింది . గత పది సంవత్సరాలు పాలించిన పాలకులకు మరియు ప్రభుత్వం వారికి ఎన్ని మాలు మా మొర విన్నవించుకున్నా మాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు . అందుకు గతంలో 10 సంవత్సరాలు ఉన్న ప్రతిపక్ష నాయకులకు కూడా మా కళాకారుల బాధలు గురించి విన్నవించావు . ఈనాటి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలకు మరియు ముఖ్యముగా ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేసినప్పుడు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . మా యందు దయవుంచి మన ప్రభుత్వం పాలనలో మిగిలిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇప్పించి మా కళాకారుల కుటుంబాలను ఆదుకొని తగిన న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గుడిపల్లి పుల్లారావు , ఆరెంపుల సతీష్ , పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ , పాతి కోటి నరసింహారావు , ఎస్.కె ఫక్రుద్దీన్ , పుల్లూరు రాము , నరాటి చంద్రమోహన్ , కొచ్చర్ల గురువయ్య , పెద్దపాక విజయ్ మరియు అనేకమంది నిరుద్యోగ ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు .

# కాలుష్యం నుంచి మా గ్రామాలను కాపాడండి

**ముఖ్యమంత్రి కి ఐదు గ్రామాల జేఏసీ విజ్ఞప్తి**

సంగారెడ్డి: కాలుష్యంతో సతమతమవుతున్న తమ గ్రామాలను కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ఐదు గ్రామాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖజిపల్లి, గడ్డపోతారం, కిష్టయ్య పల్లి, ఆలీ నగర్, గండిగూడెం జేఏసీ నాయకులు రమాకాంత్ దండే, మహేష్ నాగరాజు, కిరణ్ లు మాట్లాడారు. తమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫార్మా, కెమికల్ పరిశ్రమలు నిబంధనలు పాటించకపోవడంతో ఆ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు, మూగజీవాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఫార్మా రంగంలోనే అతి పెద్ద సంస్థలుగా చెప్పుకునే పరిశ్రమలు సైతం నిబంధనలను పాటించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నిబంధనల ప్రకారం పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను పూర్తిస్థాయిలో శుద్ధి చేసి బయటికి వదలాల్సి ఉండగా ఎక్కడ అది జరగడంలేదని అన్నారు. పరిశ్రమల నుంచి వ్యర్థాలను నేరుగా బయటకి వదులుతుండడంతో వాయు కాలుష్యం తో పాటు చెరువులు భూమి కూడా కాలుష్య కాసారం గా మారుతుందని అన్నారు. ఇలా పారిశ్రామిక వ్యర్థాలు వాయులతో తమ గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడటమే కాక మూగజీవాలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక సమీపంలోని అటవీ ప్రాంతం సైతం ఈ కాలుష్యానికి గురి అవుతూ అడవుల్లో నివసించే వన్యప్రాణులు జాతీయ పక్షులు మయూరాలు మృత్యువాత పడుతున్న పట్టించుకునే నాధుడే కరువాయాడని అన్నారు. ఇప్పటికే తాము రాష్ట్ర కాలుష్యనేత్రణ మండలి అధికారులకు పలువురు ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించినా స్పందన లేకుండా పోయిందని చెప్పారు. కాలుష్యానికి కారణం అవుతున్న 31 ఫార్మా, కెమికల్ పరిశ్రమలను మూసివేయడం లేదా తమ ప్రాంతం నుంచి తరలించి తమను రక్షించాలని ప్రాధేయపడ్డారు.

# జిల్లా కేంద్రంలో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

నిర్మల్: జిల్లా కేంద్రంలో చైన్ స్నాచర్లు దొంగలు రెచ్చిపోయారు. ఉదయం నుండి రెండు చోట్ల ఇద్దరు మహిళల మెడ లించి మూడు తులాల బంగారు నగలు దొంగలు ఎత్తుకెళ్లారు. శాంతి నగర్ లో ఒక మహిళ మెడ లోని తులం చైన్, ఎత్తుకొని పోయారు. తరువాత మయూరి హోటల్ వద్ద బైక్ పై వచ్చి వద్ద మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసు లాకెళ్లారు.ఘటనలో మహిళ కింద పడిపోయింది.స్నాచర్లు బైక్ పై పారిపోయారు. నిర్మల్ పట్టణం లో ఎక్కువ రద్దీ ఉండే ప్రదేశం నుండి దొంగలు ఎత్తుకపోవడంతో అందరికీ ఆశ్చర్యం వేస్తుంది. గత వారం రోజుల నుండి దొంగల బీభత్సం కొనసాగుతుంది మూడు రోజుల క్రితం వెంకటాపూర్ శివారులోని ఇంట్లో మధ్యాహ్నం సమయంలో దొంగతనం చేయడం అంతేకాకుండా పలుచోటలో దొంగతనాలు పాల్పడడంతో నిర్మల్ ప్రజలు భయభ్రాంతులకు చెందుతున్నారు. చేంజ్ స్నాకింగ్ చేసిన దొంగలు సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సీసీ కెమెరాలు రికార్డ్ అయిన దొంగలు భయపడడం లేదు. దొంగలను పట్టుకుని పనిలో పోలీసులు వున్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికి రుణమాఫీ చేయాలి

**-ఆంక్షలతో అన్నదాతను ఆగం చేస్తాండ్లు**
**-రైతులను ఆదుకున్న చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌దే**
**-విన్నూత్న రీతిలో చెవ్విలో పువ్వులు పెట్టుకుని నిరసన**
**-మహాత్మాగాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వినతి**

మంథని : ఎన్నికల సమయంలో రైతులందరికి రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంక్షలు పెట్టి రైతులను ఆగం చేస్తున్నారని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికి రుణమాఫీ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విన్నూత్న రీతిలో చెవ్విలో పువ్వులు పెట్టుకుని మంథని పట్టణంలోని జాతిపిత గాంధీ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందజేశారు. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం హింసలేకుండా అహింసామార్గంలో శాంతియుతంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ పేరుతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ఆయన ఆశయాలకు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. డిసెంబర్ 9న అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించి ఈనాడు 567జీఓ తీసుకువచ్చి రైతుల నోట్లో మట్టి కొట్టే కుట్ర చేశారన్నారు. రైతుబంధు లేకుండా రైతుభరోసా పేరు చెప్పిన కాంగ్రెస్ సర్కార్ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.

రైతుల చెవ్వుల్లో పూలు పెట్టి రైతురుణమాఫీ చేశామని సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్లు తెరిపించాలని, గాంధీ ఆశయాలను చెప్పుకుంటున్న పాలకులు కళ్లు తెరువాలని మహాత్మాగాంధీకి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. తాము రుణమాఫీ చేస్తామనగానే కేసీఆర్ లక్ష రుణమాఫీ చేస్తున్నాడని, తాము రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పుడే బ్యాంకులకు వెళ్లి రుణాలు తెచ్చుకోండని డిసెంబర్ 9న మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీలో ఆంక్షలు పెట్టి అనేక నిబంధనలను తెరపైకి తీసుకువచ్చారన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదుగేలా ప్రోత్సహిస్తున్నామని ఒక వైపు చెప్తూనే మరోవైపు మహిళా సంఘాల్లో ఉన్న మహిళా రైతులకు రుణమాఫీ వర్తించదని, పీఎం కిసాన్ సాయం పొందేవాళ్లకు అనర్హులంటూ ఆంక్షలు పెట్టారని ఆయన విమర్శించారు. పంటల సాగు మొదలై నాట్లు జరుగుతున్నా ఇప్పటికి రుణమాఫీ లేదు రైతుబంధు రైతుభరోసా లేదని ఆయన అన్నారు. గాంధీజీ తెల్ల టోపి ధరించి శాంతి మార్గాన్ని చూపిస్తే ఈనాడు కాంగ్రెసోళ్లు అదే తెల్లటోపిని ధరించి దేశాన్ని రాష్ట్రాన్ని, గ్రామాలను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. దేశ స్వాతంత్ర్యం కోసమే పెట్టిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చాక అలాగే కొనసాగితే దేశం సర్వనాశనం అవుతుందని ఆనాడే గాంధీ చెప్పారని, ఆయన మాటలు పెడచెవిన పెట్టి కాంగ్రెస్ పార్టీని కొనసాగిస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతును ఆదుకున్న చరిత్ర ఉందని, ఉచిత కరెంటు, పెట్టుబడి సాయం, రైతు బీమాలాంటి పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందన్నారు. కానీ ఈనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పి పాలిస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ గోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, సెగ్గిం రాజేష్, బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్లు ఆరేపల్లి కుమార్, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, నాయకులు కనవేన శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్ లతోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– ఆటో డ్రైవర్లపై పోలీసు దాడులు ఆపాలి : ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్**



కరీంనగర్: రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నిర్ణయం చేయాలని, ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసుల దాడులు ఆపాలని ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ ముకుందలాల్ మిశ్రా భవన్ సీఐటీయూ ఆఫీసులో మంగళవారం పబ్లిక్ ప్రయివేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ అధ్యక్షతన 'రవాణారంగ కార్మికుల సమస్యల'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సంహిత చట్టం సెక్షన్ 106(1) రద్దు చేయాలని, రవాణారంగ కార్మికులకు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆటో, టాటా ఏసీ కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసుల దాడులు పెరుగుతు న్నాయని, ఆటోపై టాప్ నెంబర్లు లేవని, చాలాన్ పేరుతో దాడులు చేస్తున్నారని, వాటిని ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణారంగంపై 50లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. వీరి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడంతో వారు రోడ్డున పడ్డారని తెలిపారు. రవాణారంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలన్నారు. ఓలా, ఉబర్, జస్ట్ డయల్ యాప్‌లు రద్దు చేయాలని కోరారు. ట్రాన్స్‌పోర్ట్ రంగం యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికుల కోసం కేరళ తరహా యాప్ తీసుకురావాలన్నారు. డీజిల్, పెట్రోల్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ ధరలు తగ్గించాలని కోరారు. వేలాది రూపాయలు ఫైనాన్స్‌లు తీసుకొని వివిధ రకాల వాహనాలు నడుపుతున్న వారు ఇప్పుడు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12వేలు చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమలు చేయకుండా కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సంక్షేమ చట్టం చేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో కరీంనగర్ పట్టణ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంకె. ఆరిఫ్ మొయినుద్దీన్, నాయకులు కనకయ్య, దెయ్యాల శ్రీను, ప్రభాకర్, వీరస్వామి, ముక్కెర శ్రీను, నాగరాజు, సంతోష్, రవి, శ్రీకాంత్ సతీష్ కుమార్, అనంతోజు రమేష్ మల్లేశం, షాబుద్దీన్, అనిల్, దేవయ్య, సంపత్ కుమార్, భాస్కర్ రెడ్డి, శంకర్, శ్రీధర్, నరేష్ పాల్గొన్నారు.

# ఆ నలుగురికి భూమి మీాద నూకలు

అదిలాబాద్, భూమ్మీద నూకలు ఉంటే చాలు.. బ్రహ్మ దేవుడు గీసిన ఆయుష్షు రేఖ బలంగా ఉంటే చాలు.. నరకపు చివరి అంచులకు వెళ్లినా కూడా బతికి రావచ్చు అంటారు పెద్దలు. అలాంటిదే వీరి జీవితంలో కూడా జరిగింది. లేకపోతే వాళ్లు ఎదుర్కొన్న ప్రమాదం నుంచి బయట పడడం అంటే అంత ఆషామాషి వ్యవహారం కాదు. పైగా వారు ప్రమాదానికి గురైన ప్రాంతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోది. పైగా అది దట్టమైన ఆడవి. ఒక మాటలో చెప్పాలంటే సెల్ ఫోన్ సిగ్నల్ కూడా అంతంత మాత్రమే. అలాంటి చోట ప్రమాదానికి గురి కావడం.. బతికి బయట పడటం.. మామూలు విషయం కాదు. ఆ ప్రమాదం నుంచి బయటపడిన తర్వాత వారు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. తమను కాపాడిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం అర్ధరాత్రి.. అప్పటికి సమయం రెండు గంటలు దాటింది. జోరున వర్షం కురుస్తోంది. దానికి తోడు దట్టమైన మేఘాలు.. వాతావరణంలో మార్పుల వల్ల పొగ మంచు కూడా అలముకుంది. ఈ సమయంలో ఆ రోడ్డుమీదుగా ఒక కారు వేగంగా వెళ్తోంది. సరిగ్గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామం సమీపంలో మహబూబ్ ఘాట్ లో అదుపుతప్పింది. అతివేగం వల్ల ఎడమవైపు వెళ్లాల్సిన కారు కుడివైపు మళ్ళింది. అక్కడ ఉన్న ఒక లోయలోకి దూసుకుపోయింది. కారు వేగానికి ఏకంగా 200 అడుగుల దిగువకు వెళ్ళింది. ఒక టేకు చెట్టుని ఢీ కొట్టి అక్కడే నిలిచిపోయింది.. అదే సమయంలో కారులో ఉన్న బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాలేదు. అయితే ప్రమాద తీవ్రత వల్ల ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో.. అందులో ప్రయాణిస్తున్న వారికి అర్థం కాలేదు. అయితే బతికి బట్ట కట్టామనే భావన మాత్రం వారిలో ఉంది. తీవ్ర భయాల మధ్య ఆ సమయంలో వారు డయల్ 100 కు ఫోన్ చేశారు. ఆ తర్వాత అద్భుతం జరిగి.. వారంతా ప్రాణాలతో బయటపడ్డారు. హైదరాబాద్ నగరానికి చెందిన అనగన మండల రాధాకృష్ణ, ఆయన భార్య వెంకట దుర్గ, కుమారుడు ప్రేమ్ సాయి కారులో మహారాష్ట్రలోని నాగ్ పూర్ బయలుదేరారు. అక్కడ వారి బంధువుల ఇంట్లో వేడుక ఉండడంతో.. దానికి హాజరయ్యేందుకు వారు కారులో ప్రయాణమయ్యారు. రాధాకృష్ణ కారు నడుపుతున్నాడు. కారు నిర్మల్ పట్టణం దాటి సుమారు పది కిలోమీటర్లు వచ్చింది. మహబూబ్ ఘాట్ పరిధిలోకి వచ్చింది. ఇదే సమయంలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వాహనం ఒక్కసారిగా అదుపుతప్పింది. ఆ సమయంలో కారు విపరీతమైన వేగంతో ఉంది. ఫలితంగా లోయలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో రాధాకృష్ణ కుటుంబ సభ్యులు డయల్ 100 కి ఫోన్ చేశారు.. దీంతో నిర్మల్ డిసిఆర్బి సిఐ గోపీనాథ్, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, డ్రైవర్ ముగ్గురు వెంటనే ఘటన స్థలానికి వెళ్లారు. కారులో ఉన్న వారంతా ప్రాణాలతో ఉన్నట్టు గుర్తించారు. వారిని పైకి తీసుకొచ్చేందుకు 101 కు ఫోన్ చేసి అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు కూడా తక్షణమే ఘటన స్థలానికి వచ్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పెద్ద తాడు సహాయంతో రాధాకృష్ణ కుటుంబ సభ్యులను ఒక్కొక్కరిని ఘాట్ పైకి తీసుకొచ్చారు. అప్పటికి సమయం మూడు గంటల 15 నిమిషాలు అవుతోంది. కడ్తాల్ వద్ద రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రాధాకృష్ణ తప్పుడు అంచనా తో నిర్మల్ పట్టణం మీదుగా మహబూబ్ ఘాట్ వైపు కారు మళ్ళించారు. ఆ సమయంలో వారు జాతీయ రహదారి మీదుగా ప్రయాణం చేస్తే మహబూబ్ ఘాట్ తగిలేదికాదు.. తప్పుడు అంచనా తో కారును మళ్లించడంతో ఈ ప్రమాదం జరిగింది. చావు చివరి అంచు దాకా వెళ్లి.. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో రాధాకృష్ణ కుటుంబ సభ్యులు బతికి బట్టకట్టారు. వాస్తవానికి ఆ ప్రమాదం జరిగిన తీవ్రతకు బతికేందుకు 0.1% కూడా బతికే అవకాశం లేదు. కానీ రాధాకృష్ణ కుటుంబ సభ్యులు అత్యంత తెలివిగా డయల్ 100 కు ఫోన్ చేయడం.. పోలీసులు స్పందించడం.. 101 కు పోలీసులు ఫోన్ చేస్తే అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవడం.. వంటి ఘటనలు చక చకా జరిగిపోవడంతో రాధాకృష్ణ కుటుంబ సభ్యులు పునర్జన్మ పొందారు. అయితే ఈ ఘటనపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క స్పందించారు. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. సీఐ గోపీనాథ్, ఎస్సై శ్రీకాంత్, అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు. త్వరలో వారిని అవార్డులకు సిఫారసు చేస్తామని ఆమె ప్రకటించారు.

# మత్తుకు బానిస కావద్దు - పోస్టర్ ను ఆవిష్కరించిన యశస్వి మల్కా





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు యశస్వి మల్కా (సీఈఓ ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, నాచారం) చేతుల మీదుగా యువత మేలుకో స్వచ్ఛంద సంస్థ యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. యువ విద్యార్థి లోకం మన భారతదేశం, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు, దాని వల్ల అమూల్యమైన యువత జ్ఞాన సంపద నిర్వీర్యం అవుతుందని, అది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ యాంటీ డ్రగ్ వారియర్ లో తను భాగస్వామ్యం అవుతానని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, యాంటీ డ్రగ్స్ విభాగం చాలా ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్ లేని రాష్ట్రంగా, డ్రగ్స్ ను నిర్మూలించాలని సకల్పించిందన్నారు. దానికోసం తనవంతు సహకారం అందిస్తానని యశస్వి మల్కా తెలిపారు. ఈనెల 27వ తేదీన పల్లవి స్కూల్స్ ఆల్వాల్ లో ప్రొగ్రామ్ చేస్తారని తెలిపారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ పురుషోత్తం చాట్లపెల్లి కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మెరుగు పడ్డ శాంతి భద్రతలు



న్యూఢిల్లీ, జులై 24: ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో శాంతి భద్రతల పరిస్థితి గణనీయంగా మెరుగు పడిందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆర్టికల్ రద్దు అనంతరం రాళ్ల దాడి ఘటన చోటు చేసుకోలేదని పేర్కొంది. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై 15వ తేదీ వరకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లలో 10 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మరణించారని వివరించింది. రాజ్యసభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ రాత పూర్వకంగా సమాధాన మిచ్చారు. ఇక ఈ ఆర్టికల్ రద్దు తర్వాత.. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కశ్మీర్‌లో శాంతి శకం అరంభమైందన్నారు. అలాగే రాష్ట్రం పురోగామి దిశగా సాగుతున్నందని తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ సంస్థలన్నీ సజావుగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. అయితే గతంలో రాష్ట్రంలో ఎక్కడో అక్కడ ఆందోళనలు, నిరసనలు, బంద్‌లు, రాళ్ల దాడులు నిత్యకృత్యంగా జరిగేవన్నారు. దీంతో ప్రజా జీవితం అస్తవ్యస్తంగా ఉండేదని.. కానీ నేడు ఆ పరిస్థితులు అయితే జమ్మూ కశ్మీర్‌లో లేవన్నారు. ఇక ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం రాష్ట్ర ప్రజలు.. స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోనేందుకు పోలింగ్ బూత్‌లకు పోటెత్తిన విషయం మరవరాదన్నారు. మరోవైపు జమ్మూ కశ్మీర్‌కు పర్యాటకులు భారీగా భారీ సంఖ్యలో పెరిగారని వివరించారు. అది కూడా 2023 ఏడాదిలో 2.11 కోట్ల మంది పర్యాటకులు జమ్మూ కశ్మీర్ అందాలను వీక్షించారని విశదీకరించారు. రాష్ట్రంలో నెలకొన్న శాంతి భద్రతలు.. సాంఘిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకోవైపు జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు పెరిగాయంటూ.. ప్రతిపక్షాలు ఆరోపించాయి. అలాగే పాకిస్థాన్ నుంచి భారత్‌లోకి చోరబాట్లు సైతం కొనసాగుతున్నాయని విమర్శించింది. అయితే జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులకు ముగింపు పలికేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఇటీవల న్యూఢిల్లీలో ఆ రాష్ట్రానికి చెందిన ఉన్నత స్థాయి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేసిన విషయం విధితమే. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి సెప్టెంబర్ లోపు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ ఇప్పటికే సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అమర్నాథ్ యాత్ర మరికొద్ది రోజుల్లో పూర్తి కానుంది. అనంతరం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుందని సమాచారం. ఇక కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే రంగంలోకి దిగిందని చర్చ నడుస్తుంది.

# జియాగూడ అగ్ని ప్రమాదంలో తండ్రీ కూతుర్లు మృతి



హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జియాగూడలోని వెంకటేశ్వరనగర్ ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృతిచెందారు. అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నీచర్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను మార్పాలనుకునేలోపే పై అంతస్తులకు వ్యాపించాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన ఏడు కుటుంబాల వారిని రక్షించారు. అయితే రెండో సఅంతస్తులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసలు ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పదేండ్ల బాలిక శివప్రియ మరణించగా, మరికొద్ది సేపటికే ఆమె తండ్రి శ్రీనివాస్ కూడా మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# ధర్మపురి అరవింద్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**– సీపీఐ(ఎం) డిమాండ్**




కంఠేశ్వర్: పసుపు బోర్డు ఏర్పాటుకు నిధులు కేటాయించలేని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాల క్రితం జిల్లా ప్రజలకు పసుపు బోర్డును ఏర్పాటు చేయిస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి నాలుగు సంవత్సరాల పాటు పసుపు బోర్డు అవసరం లేదని బుకాయిస్తూ ఎన్నికల ముందు ప్రధానమంత్రి తో పసుపు బోర్డు ను ఏర్పాటు చేస్తామని ప్రకటనను చేయడం ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర మంత్రులతో జిల్లా ప్రజలకు పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి పెట్టిన బడ్జెట్ సందర్భంగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయటానికి ఒక్క పైసా కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా నిజామాబాద్ టూ ఆదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కానీ, బోధన్ టు బీదర్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కానీ రూపాయిని కేటాయించకుండా మూసివేసిన చెక్కర పరిశ్రమలను తెరిపించడంలో బడ్జెట్లో ప్రతిపాదనలు లేనప్పటికీ జిల్లా ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన బిజెపి ఎంపీ ధర్మపురి అరవిందు నోరు మెదపకపోవడం జిల్లా ప్రజలను మోసం చేయడమే అవుతుందని తన చేతకానితనాన్ని జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి ఆయన తన పొరపాటును అంగీకరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు తెలిపారు.

# హాస్టల్లో యువతి గొంతు కోసి దారుణంగా హతమార్చాడు..



హైదరాబాద్ : ఓ దుండగుడు అర్ధరాత్రి లేడీస్ హాస్టల్లో చొరబడి ఓ యువతి గొంతు కోసి హతమార్చిన ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని లేడీస్ హాస్టల్లోకి అర్ధరాత్రి ఓ వ్యక్తి చొరబడ్డాడు.

బిహార్కు చెందిన కృతి కుమారి(24) అనే యువతి గదిలోకి ప్రవేశించి కత్తితో యువతి గొంతు కోసి, దారుణంగా హతమార్చాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. యువతి రక్తపు మడుగులో ఉండడాన్ని గమనించిన హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్మార్టానికి తరలించారు. హత్యకు గల కారణాలు తెలియరాలేదని తెలిపారు. నిందితుడిని గుర్తించేందుకు ఆ ప్రాంతంలో ఉన్న అన్ని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**